శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



# మాజీ సియం జగన్మోహన్‌రెడ్డికి 10 లక్షల విరాళపు చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

## జగనన్న ప్రత్యేక ప్రశంసలందుకున్న ప్రతాప్‌రెడ్డి



**కావలి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త** విజయవాడ వరద బాధితుల సహాయార్థం మాజీ ముఖ్యమంత్రి, వైసిపి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి 10 లక్షల విరాళపు చెక్కును అందజేశారు. బుధవారం వైఎస్ జగన్‌ను ఆయన నివాసంలో వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి కలిశారు. పది లక్షల విరాళపు చెక్కును అందజేసి ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌తో ఆయనకు వున్న సన్నిహిత సంబంధాలతో కొంతసేపు ఇద్దరు పలు విషయాలపై ముచ్చటించుకున్నారు. కావలి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి దాతృత్వాన్ని జగనన్న కొనియాడుతూ అభినందించారు.

## విజయవాడ లోతట్టు ప్రాంతాల్లో కొనసాగుతున్న కావలి రెడ్‌క్రాస్ వైద్య సేవలు




**కావలి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త** విజయవాడ వరద బాధితులకు పలు ప్రాంతాలలో కావలి రెడ్‌క్రాస్ మెడికల్ రిలీఫ్ టీం సభ్యులు వైద్య సేవలు అందిస్తున్నారు. రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రశంసలు అందుకున్నారు. రెడ్‌క్రాస్ రాష్ట్ర శాఖ సూచించిన లోతట్టు ప్రాంతాలైన సితారనగర్, కండ్రిక, సింగ్‌నగర్‌లలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలలో ఉచితంగా మందులను పంపిణీ చేసి ప్రాథమిక చికిత్సలు నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో అక్కడ పర్యటిస్తున్న రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌లు ఈ వైద్య శిబిరాల్ని సందర్శించారు. కావలి నుండి లక్ష రూపాయల విలువైన మందులు తీసుకొచ్చి ఉచితంగా పంపిణీ చేస్తున్నందుకు అభినందించారు. అదే సమయంలో అక్కడ వున్న మచిలీపట్నంకు చెందిన రెడ్‌క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యులు రమేష్‌బాబు కావలి రెడ్‌క్రాస్ బృంద సభ్యుల్ని మంత్రి, ఎమ్మెల్యేకు పరిచయం చేశారు. గతంలో ఈ బృందం కేరళ, చెన్నై వరదలు, హుదూద్, తిత్లి తుఫాన్‌లో కూడా సేవలందించారని తెలియజేశారు. ప్రకృతి వైపరీత్యాలకు సత్వరమే స్పందిస్తున్న కావలి రెడ్‌క్రాస్ శాఖను, వారిని ప్రోత్సహిస్తున్న కావలి ప్రజలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కావలి మెడికల్ రిలీఫ్ టీం సభ్యులు బీద లక్ష్మీనంద, నచికేత్, ఫయాజ్, మధు, వెంకటేశ్వర్లను మంత్రి నాదెండ్ల ప్రత్యేకంగా అభినందించారు.

## అదాని కృష్ణపట్నం పోర్టులో భారీ నౌక




**ముత్తుకూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త** అదాని కృష్ణపట్నం పోర్టులో బుధవారం ఉదయం భారీ నౌక (కేఫ్ వేజల్) బెర్త్ నంబర్ 3లో లంగర్ వేసుకొంది. అదాని కృష్ణపట్నం పోర్టులోని మూడవ నంబర్ బెర్త్‌లో మొట్టమొదటిసారి ఎంవి యాన్‌లి అనే పెద్ద నౌక లంగర్ వేసుకుంది. మూడవ నెంబర్ బెర్త్ వద్ద డ్రెజ్జింగ్ అనంతరం భారీ నౌక లంగరు వేయడం ఇదే మొదటిసారి. ఈ నౌక 288.88 మీటర్ల పొడవు కలిగిన 17.48 మీటర్లు డెప్త్ కలిగినది. భారీ నౌకలో సౌతాఫ్రికా నుంచి 1 లక్ష 50 వేల మెట్రిక్ టన్నుల బొగ్గుతో అదాని కృష్ణపట్నం పోర్ట్‌కు చేరుకొంది. ఈ భారీ నౌకను పోర్టులో మూడవ నంబర్ బేర్త్ వద్ద మెరైన్ టీమ్ విజయవంతంగా కెఫ్ వేజల్ లంగర్ వేసుకునేందుకు కృషి చేసింది. కేఫ్ వేజల్ రాకతో అదాని కృష్ణపట్నం పోర్టు సిఈవో జిజెరావ్, జగదీష్ పటేల్, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఓఓ రాజన్ బాబు, కెప్టెన్ రజిత్ గార్గ్ కెప్టెన్ సాహు, కార్పొరేట్ అఫైర్స్ హెడ్‌జి వేణుగోపాల్, అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, ఎస్‌కె జునీద్, ఎండి సిరాజ్, వివిధ విభాగాలు హెచ్‌ఓడిలు తదితరులు పాల్గొన్నారు.

## మూడవ రోజు వరద ప్రాంతాల్లో కోవూరు ఎమ్మెల్యే



**కోవూరు, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** వరద బీభత్సానికి గురై ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న విజయవాడ వరద బాధిత కుటుంబాలకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మరింత బాసటగా నిలిచారు. బుధవారం మూడవ రోజు 54వ డివిజన్ పరిధిలోని ప్రాంతాల్లో పర్యటించి ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలపై అడిగి తెలుసుకున్నారు. ఆ డివిజన్ పరిధిలోని ప్రతి ఇంటికి ఆమె స్వయంగా వెళ్లి బాధిత కుటుంబాలతో మాట్లాడారు. ఈ ప్రభుత్వం వరద బాధితులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని, ఎవరు కూడా అధైర్య పడవద్దని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇక్కడే ఉండి వరద బాధితులకు బాసటగా నిలుస్తున్నారన్నారు. ప్రస్తుతం 54వ డివిజన్‌లో నూరుశాతం ఎనిమిరేషన్ పూర్తిచేసేలా సంబంధిత అధికారులు, సిబ్బంది తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆమె స్వయంగా పలువురు దుకాణదారులను , వైద్య సహాయక బృందంలోని వైద్యులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో ఆమె వెంట స్థానిక పార్టీ నాయకులు, అధికారులు ఉన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లైన్ బ్లాక్ లు పునరుద్ధరణ



**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** విజయవాడ పునరుద్దరణ పనులలో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ నేతృత్వంలో స్థానిక 61వ డివిజనులోని వరద నీటిని తొలగించడానికి అవసరమైన చర్యలను బుధవారం తీసుకున్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సెక్షన్ వర్కర్స్, వారి వెహికల్ సహాయంతో డివిజను పరిధిలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లైన్ బ్లాక్ ను పునరుద్దరించి, వరద నీటి ప్రవాహానిక్ ఎలాంటి అంతరాయాలు కలుగకుండా పర్యవేక్షిస్తున్నారు.

## వరధబాధితులకు బుచ్చి వ్యాపారవేత్తలు 4 లక్షల విరాళం



**బుచ్చి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త** విజయ వాడ వరధ బాధితులకు సహాయం చేయాలన్న సంకల్పంతో సిఎం చంద్ర బాబునాయుడు పిలుపు మేరకు సిఎం సహాయనిధికి బుచ్చిరెడ్డిపాళెం వ్యాపారవే త్తలు 4 లక్షలు విరాళాన్ని కోవూరు శాస నసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి చెక్కులను అందజేశారు. బుచ్చిరెడ్డిపాళెం వవ్వేరు బ్యాంకు మాజీ చైర్మన్, జడ్‌పిటిసి మెంబర్ సూరా ప్రదీపా 50 వేల రూపాయాలు చెక్కును అందజేశారు. దామరమడుగు జక్కా వెంకయ్య చారిటబుల్ ట్రస్టు నుండి సుంకర ఆధినారాయణ, బెల్లంకొండ లక్ష్మయ్య 2 లక్షలు, బుచ్చిరెడ్డిపాళెం ఎం.కె రియల్ ఎస్టేట్ నుండి భువనేశ్వరం మురళీ కృష్ణా, మండల ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ దర్శి మాలకొండయ్య, మారంపూడి జగదీష్, సిహెచ్ నాగభూషణం 1 లక్ష 50 వేల రూపాయాలు చెక్కులను ఎమ్మెల్యేకి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు ఇటువంటి విపత్కర పరిస్థితులలో దాతలు ముందుకు రావడం అభినందనీయమని ధన్యవాదాలు తెలిపారు.

## 17 నుండి మండలంలో స్వభావ్ స్వచ్ఛత..సంస్కార్ స్వచ్ఛత

**రాపూరు, సెప్టంబరు11ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఈ నెల 17వ తేది నుండి అక్టోబర్ 2వ తేది వరకు స్వచ్ఛతా హా సేవా కార్యక్రమంలో బాగంగా స్వచ్ఛత..సంస్కార్ స్వచ్ఛత కార్యక్రమాలను అన్ని పంచాయితీలలో నిర్వహించనున్నట్లు రాపూరు ఇన్‌చార్జ్ యంపీడీఓ ఎల్.ఏడుకోండలు బుదవారం తెలిపారు. ఇందులో ఒక్కోరోజు ఒక్కో కార్యక్రమాన్ని మండాలానికి చెందిన మండల స్థాయి అధికారుల పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అన్ని పంచాయితీలో విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# భక్తులతో కిక్కిరిసిన గణేష్ ఘాట్



**నెల్లూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త** హరహర మహాదేవ్ శంభో శంకర జై బోలో గణేష్ మహరాజ్‌కి జై అంటూ గణేష్ ఘాట్ మార్మోగింది. నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి గణనాధుని పల్లకి మోస్తూ శంఖం ఊదుతూ ఉత్సాహంగా ఊరేగింపులో పాల్గొన్నారు. గణేష్ ఘాట్ భక్తులతో కిక్కిరిసింది. మహిళా శోబాయాత్ర, గంగాహారతి కార్యక్రమాలతో హోరెత్తింది. గణేష్ ఘాట్‌లో

## నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



నిమజ్జన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. నెల్లూరు గ్రామ దేవత ఇరుకళల పరమేశ్వరి



అమ్మవారి పాదాల చెంత అత్యంత అద్భుతంగా సామూహిక నిమజ్జన కార్యక్రమం జరిగింది.

# రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు మళ్లీ టిడిపి తీర్థం

## చంద్రబాబు, నారా లోకేష్‌లను కలిసిన బీద




**కావలి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త** కావలి మాజీ శాసనసభ్యులు, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు వైసిపికి రాంరాం చెప్పి మళ్లీ తెలుగుదేశం పార్టీ గూటికి చేరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌లను వారి నివాసంలో బీద కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. కావలి నియోజకవర్గంలో టిడిపి రాజకీయాలలో రారాజుగా ఎదిగి టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకు అత్యంత సన్నిహితంగా మెలిగిన విషయం తెలిసిందే. టిడిపిలో అంచెలంచెలుగా ఎదిగి ప్రత్యేకతను చాటిచెప్పారు. బీద సోదరుల హవా సాగుతున్న తరుణంలో టిడిపి పరాజయం పాలై వైసిపి అధికారంలోకి రావడంతో టిడిపికి గుడ్‌బై చెప్పి వైసిపిలో చేరి రాజ్యసభ సభ్యత్వాన్ని దక్కించుకున్నారు. వైసిపి అగ్రనేత విజయసాయిరెడ్డికి, తనకు వున్న అత్యంత సన్నిహిత సంబంధాలతో టిడిపిని వీడి వైసిపికి వెళ్లినట్లు బీద ఆనాడు జోరుగా ప్రచారం సాగించారు. బీద మస్తాన్‌రావు టిడిపిని వీడడంతో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ఆయన అనుయాయులు, అభిమానులు, టిడిపి నేతలు ఒక్కసారిగా అవాక్కయ్యారు. కావలి రాజకీయాలలో ఆనాటి వైసిపి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి, టిడిపి మాజీ ఎమ్మెల్యేగా వున్న బీద మస్తాన్‌రావుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే స్థాయికి వెళ్లిన నేపథ్యంలో ఆయన టిడిపిని వీడి వైసిపిలో చేరడంతో ఆనాడు కూడా రాజకీయ దుమారం రేగింది. ఈ ఎన్నికలలో వైసిపి ఘోర పరాజయం కావడంతో మళ్లీ ఆ పార్టీని వీడి టిడిపిలోకి జంప్ చేశారు. ఇది కూడా కావలి నియోజకవర్గంలో పెద్ద చర్చగా మారింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బీద మస్తాన్‌రావు సొంత పంచాయతీ అయిన ఇస్కపల్లిలో వైసిపికి మెజార్టీ రాకపోతే రాజకీయాలకు దూరంగా వుంటానని ఆయన ప్రకటించిన విషయం ఈ ప్రాంత ప్రజల చెవుల్లో మారుమోగుతుంది. పట్టుమని మూడు నెలలు కాక ముందే ఆయన వైసిపికి రాంరాం చెప్పి తిరిగి టిడిపి గూటికి చేరారు. కావలి నియోజకవర్గంలో తన పాత మార్క్‌ను కొనసాగిస్తూ రెండో కుంపటికి తెర లేపుతారా, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి బాటలోనే తన పయనం అని ప్రకటిస్తారా అన్నది వేచి చూడాల్సి వుందని రాజకీయ పరిశీలకులు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు.

## నాడు అక్రమ లేఔట్లు... నేడు సక్రమ లే ఔట్లా..? వాకాటి సూటి ప్రశ్న



పొదలకూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మంత్రి కాకాణి పై నోటికి వచ్చినట్లు మాట్లాడుతూ అవినీతి జరిగిపోతుంది.. అన్యాయం జరిగిపోతుంది అన్నట్లు పొదలకూరులో అన్ని లేఔట్‌లు కాకాణి భినామీలేనని అవన్నీ అక్రమేమని జిల్లా స్థాయిలో ప్రెస్ మీట్‌లు పెట్టి గగ్గోలు పెట్టిన సోమిరెడ్డి నేడు పొదలకూరులో అదే లేఔట్లు ఏలా సక్రమం అయ్యాయా అని పొదలకూరు వైఎస్ఆర్‌సిపి మేజర్ పంచాయితీ ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని సూటి ప్రశ్న వేసారు. పొదలకూరు పట్టణంలోని వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశాన్ని వైఎస్ఆర్‌సిపి నాయకులు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వాకాటి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ అధికారం లేనప్పుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కాకాణిపై అవినీతి ఆరోపణలు చేసి లే ఔట్లు అన్ని కాకాణి భినామిదేనని అక్రమ ప్రచారం చేస్తూ నేడు సర్వేపల్లి ఎమ్మెల్యేగా గెలుపొందిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఫలితాలు వెల్లడైన వెంటనే హుటాహుటిన పొదలకూరు లేఔట్ల పై దృష్టి పెట్టి దాని ముఖద్వారాలని కూల్చివేసి లేఔట్‌ల యజమానిని భయభ్రాంతులకు గురి చేసి నుడా అధికారుల చేత కేసులు పెట్టించి నానా హంగామా సృష్టించారు. అయినా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఏమాత్రం స్పందించలేదని తెల్చుకోమని సోమిరెడ్డి విజ్ఞప్తికి వదిలేసారని ఇది ప్రజలందరూ గమనిస్తున్న విషయమేనని వాకాటి ప్రశ్నించారు. అలాగే ఇప్పుడు అదే అక్రమ లేఅవుట్లు సక్రమం అయిపోయి వ్యాపారాలు చేసుకుంటున్నారు. అంటే నాటి బినామీలు నేడు సోమిరెడ్డి బినామీల లేకపోతే లే అవుట్ యజమానుల దగ్గర లంచాలు దొబ్బి మాట మరిచి అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ అవినీతికి పాల్పడుతున్న సోమిరెడ్డి గురించి ఏమి మాట్లాడాలి అంటూ ఆయన ఆరోపించారు. అలాగే అధికారంలోకి రాగానే విరువూరు ఇసుక రీచ్ మీద 100 కోట్లు దోచుకోవడానికి వేసిన స్కెచ్‌ను మా నాయకుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి అప్పుడే బయట పెట్టారన్నారు. ఇప్పుడు అదే మాటని మీ పార్టీ నాయకుల, వీడియో రూపంలో ఉన్న సాక్ష్యం మీడియాలో ప్రత్యక్షమైంది. మేము సోమిరెడ్డిని ఒకటే ప్రశ్నింస్తున్నాము పొదలకూరులో వేసిన లేఔట్లన్నీ కాకాణి గోవర్ధన్ రెడ్డి బినామీలవి అని అన్నారు. వాటి అన్నిటి మీద చర్యలు తీసుకుంటామని పోలీస్ కేసులు పెడతామని మీరు చెప్పారు. పొదలకూరులో ఎప్పుడు లేని నీచ సంప్రదాయానికి మీ నాయకుడు ప్రారంభించ్చి వారి దగ్గర నుండి ఎంత డబ్బు చేతులు మారిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో మూడో రోజు పర్యటించిన ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త** కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు వరుసగా మూడో రోజు విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. రాష్ట్ర పురపాలక మంత్రి పొంగూరి నారాయణ, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి, నాయకులు అధికారులతో కలిసి విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి కాలనీలో బుధవారం ప్రతి వీధికి వెళ్లి బాధితులతో మాట్లాడారు. జక్కంపూడి కాలనీలో 90శాతం నీళ్లు బయటకు వెళ్లగొట్టడంతో పాటు అన్ని ఇళ్లకు నిత్యవసర వస్తువులు అందజేశారని బాధితులు తెలిపారు. విద్యుత్ సరఫరా పునరుద్దరించినందున, ఇళ్లలోని మోటార్లను రిపేరు చేస్తే నీటి సమస్య తీరుతుందని మంత్రి దృష్టికి తెచ్చారు. రిపేర్ల కోసం ప్రత్యేకంగా సిబ్బంది రాత్రింబవళ్లు పని చేస్తున్నారని, అప్పటి వరకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న సురక్షిత నీటిని వాడుకోవాలని మంత్రి సూచించారు. వరదల దృష్ట్యా వైరల్ ఫీవర్స్ ఎక్కువయ్యే అవకాశం ఉన్నందున, మందులు ఇతర వస్తువులతో కూడిన కిట్లను వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తుండగా నేతలు వాటిని పరిశీలించారు. ఇంకా అవసరమైన మందులు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉంచుకొని వైద్య సేవలు అందించాలని సిబ్బందిని మంత్రి ఆదేశించారు. మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ నీళ్లు బయటకు వెళ్ళగొట్టే ప్రక్రియ సాయంత్రానికి పూర్తవుతుందని, రేపటికల్లా బురద తొలగించి శానిటేషన్ కార్యక్రమాలు పూర్తి చేస్తామని చెప్పారు. మొత్తం 32 డివిజన్లకు గాను 28 డివిజన్లలో పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చాయన్నారు. మిగిలిన నాలుగు డివిజన్లలోనూ ఒకట్రెండు రోజుల్లో సహాయక చర్యలన్నీ పూర్తవుతాయని అన్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నారగేశ్వరరావు సూచనతో కందుకూరు ప్రాంతానికి చెందిన పలువురు టీడీపీ నేతలు సహాయ కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నారు. బాధితుల కోసం ఎమ్మెల్యే చేతుల మీదుగా విరాళాలు అందజేస్తున్నారు.

## ఆలయ నిర్మాణానికి సహకరించండి



**కందుకూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గంలోని పలు చోట్ల ఆలయాల నిర్మాణాలకు సహకారం అందించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. బుధవారం విజయవాడలో మంత్రి రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని నాగేశ్వరరావు కలిసి నియోజకవర్గంలోని పలు అంశాల పై సుధీర్ఘంగా చర్చించారు. ఉలవపాడు మండలం చాకిచర్ల, వలేటివారిపాలెం మండలం శామీరపాలెం (కూనిపాలెం) గ్రామాల్లో రామాలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటి స్థానంలో కొత్త నిర్మాణాల కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. నిర్మాణానికి తమవంతుగా కొంత మొత్తాన్ని భరించేందుకు గ్రామస్తులు సిద్ధంగా ఉన్నారని, మిగిలిన మొత్తం టీటీడీ నుంచి మంజూరు చేయించాలని నాగేశ్వరరావు కోరారు. అలాగే వలేటివారిపాలెం మండలం బొంతవారిపాలెం గ్రామంలో నూతన రామాలయ నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించి నిధుల మంజూరుకు హామీ ఇవ్వడంతో ఎమ్మెల్యే నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విజయవాడకు వెళ్లిన కార్మికులకు మెరుగైన వసతులు కల్పించాలి : సీఐటీయూ డిమాండ్




**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** విజయవాడలో వరద బాధితులను ఆదుకునేందుకు వెళ్లిన నెల్లూరు మున్సిపల్ కార్మికులకు భోజనం వసతి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి కే.పెంచల నరసయ్య, సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్ మాట్లాడుతూ విజయవాడలో వరదల సందర్భంగా లక్షలాదిమంది నిరాశ్రయులు అయినారని, అక్కడ పరిసరాలు పరిశుభ్రం చేసేందు, వారిని ఆదుకునేందుకు జిల్లా నుండి దాదాపు వందలాది మంది నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ నుండి కార్మికులు వెళ్లారని పేర్కొన్నారు. దాదాపు పది రోజుల నుండి నిరంతరాయంగా పనిచేస్తున్నారు. అక్కడ మున్సిపాల్ కార్మికులకు మాస్కులు, గ్లౌజులు, బూట్లు వంటి వస్తువులు ఇవ్వకపోవడం వలన బురదలోనే, వాన నీటిలోనే పనిచేయడం వలన కాళ్లు చేతులు పాటి పట్టి పుండ్లు వస్తున్నాయని, కొంతమంది అనారోగ్యం బారిన పడ్డారని తెలియజేశారు. సరైన సమయానికి భోజనం అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. మానవతా దృక్పథంతో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులను కొంతమంది అధికారులు భయభ్రాంతులకు గురి చేయడం మంచిది కాదన్నారు. కనీసం టైంకు భోజనం, అల్పాహారం కూడా ఇవ్వకుండా పనిచేస్తున్నారని వివరించారు. అదేమని అడిగితే మీకు మెమోలిస్తున్నారని కొంతమంది అధికారులు బెదిరిస్తూ కార్మికులను భయాందోళనకు గురించి చేస్తున్నారని తెలిపారు. కేవలం మూడు రోజుల మాత్రమే ఉండాలని చెప్పి తీసుకెళ్లి, అక్కడ పరిస్థితులు దృష్ట్యా మున్సిపల్ కార్మికులు కూడా సర్దుబాటు చేసుకుని పది రోజుల నుండి నిద్రాహాలు మాని పనిచేస్తున్నారు చెప్పారు. అధికారులు స్పందించి వారిని వెంటనే వారి స్వస్థలాలకు రప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అనేకమంది మున్సిపల్ కార్మికులు నిరంతరాయంగా శ్రమించడం వల్ల అలసిపోయి, అనారోగ్యనికి గురైనారన్నారు. కొంతమంది అనారోగ్యం దృష్ట్యా విజయవాడకి వెళ్ల లేనటువంటి వారికి మెమోలు ఇచ్చారని, వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. విజయవాడ వరద సాయంలో పాల్గొన్న మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు ఇవ్వాలని, ఐదు రోజులు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం హెల్త్ ఆఫీసర్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ మాట్లాడుతూ నిన్న భోజనం సమస్య వచ్చింది దానిని వెంటనే పరిష్కరించామని వివరించారు. ముధవారం కూడా కార్మికులకు భోజనానికి ఒక్కొక్కరికి 400 రూపాయలు నగదు ఇచ్చాము అని తెలిపారు. అక్కడ పనిచేస్తున్న కార్మికులను నెల్లూరు కు తీసుకువచ్చేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నామని, విజయవాడకి వెళ్ళని కార్మికుల సంబంధించి వివరణ తీసుకొని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకు లు కామాక్షమ్మ, సునీల్, వర్మమ్మ, భారతి, శ్రీను, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కనుపర్తిలో అగ్ని ప్రమాదం

### విఘ్నేశ్వరుని గ్రామోత్సవంలో అపశృతి గడ్డివాము దగ్ధం, రూ. 60 వేలు ఆస్తి నష్టం

**పొదలకూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**



పొదలకూరు మండలం కనుపర్తి గ్రామంలో బుధవారం అగ్ని ప్రమాదం జరిగింది. వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా గ్రామంలో ఊరేగింపు జరుగుతుండగా అపశృతి చోటు చేసుకుంది. టపాకాయలు కాలుస్తుండగా రవ్వలు పడి గడ్డివాము దగ్ధమై మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న పొదలకూరు ఎస్ఐ హనీఫ్ సంఘటన ప్రదేశానికి చేరుకుని వాటర్ ట్యాంకర్ సహాయంతో మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా కృషి చేశారు. విజయవాడలో వరదల నేపథ్యంలో పొదలకూరు, రాపూరు, ఆత్మకూరు ఫైర్ వాహనాలు అందుబాటులో లేకపోవడంతో నెల్లూరు నుండి ఫైర్ వాహనం సహాయంతో సిబ్బంది గ్రామానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. గ్రామానికి చెందిన మల్లికార్జున రెడ్డి గడ్డివాము అగ్నికి ఆహుతైంది. సుమారు రూ. 60 వేలు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు వాపోయారు.

# వక్ఫ్‌బోర్డ్ ఆదేశాలతో ఫాయాజ్‌కే గంథం

**అనుమసముద్రంపేట, సెప్టెంబర్11ప్రభాతవార్త:**



ఏఎస్‌పేటలో వెలసియున్న శ్రీఖాజా నాయబ్‌ర సూల్ దొరసానమ్మల 251వ గంథమహోత్సవం గంథం ఎత్తే కార్యక్రమాన్ని దర్గా వంశస్తుడు ఎస్‌జి.ఎన్.ఫయాజ్అహ్మద్‌కు కల్పిస్తూ రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ సిఇఒ ఆదేశాలు జారీ చేయడంతో ఆ పత్రాలను ఫయాజ్‌కు అందించినట్లు దర్గా వక్ఫ్‌బోర్డ్ ఇఒ షేక్ మొహమ్మద్ హుస్సేన్ విలేకర్ల సమావేశంలో తెలిపారు. వివరాల్లోకి వెళితే దర్గా మాజీ ఉపసజ్జాద నఫీజ్‌బాషా గంథం ఎత్తే అవకాశం కల్పించాలని హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు ఆయన అభ్యర్ధనను పరిశీలించాలని రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ సిఇఒకు ఉత్తర్వులు జారీ చేసింది. నఫీజ్‌ఆర్డర్‌పై మాజీ ముతవల్లి హాఫీజ్ పాషా హైకోర్టులో అప్పీలుకు వెళ్ళగా ఓ వారం పాటు ఇద్దరి వాదనలకు సంబంధించి స్టే ఇస్తూ తదుపరి కార్యక్రమాలను నర్వహించాలని సిఇఒ ఆదేశాలు జారీ చేయగా ఆ మేరకు ఆయన మూడవ వ్యక్తి దర్గా వంశ స్తుడు గత సంవత్సరం గంథం ఎత్తిన ఎస్‌జిఎన్‌ఫయాజ్ అహ్మద్‌కు ఒక్కరోజు గంథం ఎత్తడానికి అవకాశం కల్పిస్తూ ఆదేశాలు జారీ చేశారు. తదుపరి రెండు రోజుల కార్యక్రమాలు చిరాగా , తహలీల్ ఫతేహాలో సజ్జాదాగా హాఫీస్‌పాషా రావచ్చని ఆయన రాని యడల వక్ఫ్‌బోర్డ్ ఆధ ర్వంలో తామే నిర్వహిస్తామని ఇఒ తెలిపారు.

# విజయవాడలో పనిచేస్తున్న కావలి పారిశుధ్య కార్మికుల్ని కావలికి రప్పించాలి

**కావలి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త** విజయవాడ వరద ముంపు బాధితుల సహాయార్ధం మున్సిపల్ కార్పొరేషన్ పరి శుభ్రం చేసేందుకు కావలి నుండి పారి శుధ్య కార్మికుల్ని విజయవాడకు తరలిం చారని వారిని వెంటనే కావలికి తీసుకు రావాలని సిఐటియు నేతలు డిమాండ్ చేశారు. బుధవారం కావలి మున్సిపల్ మేనేజర్ షేక్ సికిందర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నేత పసుపులేటి పెంచలయ్య మాట్లాడారు. కావలి మున్సిపాల్టీ నుండి 90 మంది కార్మికుల్ని విజయవాడకు పంపారన్నారు. మూడు రోజుల్లో తిరిగి కావలికి పంపిస్తామని చెప్పి ఇప్పటికి 9 రోజులైంది న్నారు. కార్మికులు వెళ్లేటప్పుడు రెండు జతల బట్టలు మాత్రమే తీసుకొని వెళ్లడం జరిగిందన్నారు. ఆ బట్టలు బురద నీళ్లలో తడిచిపోయి వేసుకునేందుకు కూడా బట్టలు లేవన్నారు. కార్మికుల బాగోగులను పట్టించుకోలేదన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు బురద నీళ్లలో కార్మికులు పనులు చేస్తూ అలసిపోయారన్నారు. వారి ఆరోగ్యం కూడా దెబ్బతింటుందన్నారు. కావలి నుండి తీసుకొని వెళ్లిన పారిశుధ్య కార్మికుల బాగోగులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. విజయవాడకు వెళ్లిన కార్మికులకు ఇక్కడ మస్టర్లు వేయకుండా పనులకు ఆపేసి ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరికలు చేశారు. విజయవాడకు వెళ్లిన కార్మికులను కావలికి రప్పించి వారికి ఐదు రోజులు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కావలిలో విధులకు ఆపేసిన కార్మికులకు వెంటనే మస్టర్లు వేసి పనులకు పంపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.మధుసూదన్‌రావు, యూనియన్ నాయకులు తురక శీనయ్య, కె.బాబు, శెట్టిపల్లి మాలకొండయ్య, మహిళా నాయకులు పల్లిపాటి అనిత, పరుసు చిన్నమ్మ తదితర కార్మికులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వరికుంటపాడు, సెప్టెంబర్11, ప్రభాతవార్త:** వరికుంటపాడు విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో జడదేవి ఫీడర్‌కింద వున్న గ్రామాలలో గురువారం ఉదయం 9గంటలనుంచి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ సరఫర వుండదని ట్రాన్స్‌కో ఎఇ కుతుష్‌భాష తెలిపారు. ఈఫీడర్ పరిధిలోనితూర్పుచెన్నంపల్లి , తూర్పుబోయమడు గుల, జడదేవి, కనియంపాడు గ్రామాలలో నూతనంగ 24గంటల త్రీఫేస్‌లైన్ ఏర్పాటు చేస్తున్న కారణంగవిద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని కావున వినియోగదారులు, రైతులు గమనించాలని ఆయన కోరారు.

# నేడు గోనుపల్లిలో ఉచిత కంటి వైద్యశిభిరం

గోనుపల్లి(రాపూరు), సెప్టంబరు11ప్రభాతవార్త మండలంలోని గోనుపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉచిత కంటి వైద్యశిభిరం నిర్వహించనున్నట్లు నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని ఎన్.పి.సి.బి యూనిట్ కంటి వైద్య సహాయకులు బి.గురవయ్యబుదవారం తెలిపారు. జిల్లా అంధత్వ నివారణా సంస్థ ఆద్వర్యంలో ఈ శిభిరం నిర్వహించనున్నట్లు ఆయనచెప్పారు. ఈ శిభిరంలో ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు కంటి పరిక్షలను నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని విద్యార్ధినీ, విద్యార్ధులతో పాటు వారి తల్లితండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# కొనసాగుతున్న వినాయక నిమజ్జనాలు

**బిట్రగుంట, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** బోగోలు మండలం తాటిచెట్లపాళెం సముద్ర తీర ప్రాంతాన బుధవారం కూడా మండలంలోని వివిధ కూడళ్లలో విశేష పూజలందుకున్న వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం కొనసాగింది. గట్టి పోలీస్ భద్రత ఏర్పాట్ల మధ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీంతో సముద్ర తీర ప్రాంతాన బంధుమిత్రులు, స్నేహితులతో సందడి నెలకొనింది.



# తాటిచెట్లపాళెంలో పౌష్టికాహార మాసోత్సవాలు

**బిట్రగుంట, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** బోగోలు మండలం తాటచెట్లపాళెం అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జువ్వలదిన్నె సెక్టార్ సూపర్‌వైజర్ బి.వి.సుభాషిణి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు మంజుల, సర్పంచ్ కె.గిరిబాబు, ఎఎన్‌యంలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ సుభాషిణి మాట్లాడుతూ పోషకాహార విలువలు గురించి గర్భవతులు, బాలింతలకు వివరించారు.



# అనుమతుల మేరకు వినాయక ఉత్సవాలు నిర్వహించండి

**వలేటివారిపాలెం సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** ఈ నెల 7వ తేదీ నుంచి జరిగే మండలంలో నిర్వహించే వినాయక విగ్రహాల పూజలు, నిమజ్జనం తదితర కార్యక్రమాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని స్థానిక ఎస్సై ఎల్ రాములు ప్రజలకు సూచించారు. ప్రభుత్వశాఖల అనుమతుల మేరకు ఉత్సవాలు నిర్వహించాలని సూచించారు. నిర్దేశించిన తేదీలలోనే పూజలు, ఊరేగింపులు, నిమజ్జనాలు చేయాలని ఆయన నిర్వహకులుకు విజ్ఞప్తిచేశారు. ఇందులో అసాంఘికచర్యలు చేపడితే కఠినచర్యలు ఉంటాయని ఎస్సై అన్నారు. బుధవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ మండలంలో 54వినాయక విగ్రహాలుకు పూజాకార్యక్రమాలకు అనుమతించినట్లు తెలిపారు. ఇప్పటికే 10విగ్రహాలుదాకా పూజలు అనంతరం నిమజ్జనం చేసినట్లు ఆయన వివరించారు. మిగిలిన వారు సైతం ప్రశాంతవరణంలో ఉత్సవకార్యక్రమాలు పూర్తిచేయాలని ఆయన కోరారు.




# గర్భవతులు,బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

**చేజర్ల సెప్టెంబర్ 11 ప్రభాతవార్త** గర్భవతులు బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సురేఖ తెలిపారు. ఈ సందర్భంగా చేజర్ల 1 అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పౌష్టికాహార మాసోత్సవాలు ఐసిడిఎస్ అధికారుల ఆదేశానుసారం నిర్వహించా రు. అనంతరం సురేఖ మాట్లాడుతు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల రక్తహీనత, పిల్లలు బరువు తక్కువగా పుట్టడం జరగకుండా నివారించవచ్చునని తెలిపారు. అలాగే ప్రతి రోజు చిరుధాన్యాలతో తయారు చేసినటువంటి వంటకాలు తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అలాగే పాలు గుడ్లు ఆకుకూరలు ప్రతి రోజు ఆహారంలో తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని సూచించారు. పౌష్టికాహార మాసోత్సవాలపై అవగాహన కల్పించారు. అలాగే చిరుధాన్యాలతో చేసిన వంటకాలను పాలు, గుడ్లు, మెనుగా ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్ వేణుమాధవి, దేవి, ఎఎన్ఎం, ఆశావర్కర్, గర్భవతులు, బాలింతలు, తల్లిలు పిల్లలు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో జాతీయ మాసోత్సవాలు

కొడవలూరు సెప్టంబరు 11 ప్రభాతవార్త: పౌష్టికాహార మాసోత్సవాలలో భాగంగా కోవూరు ప్రోజెక్టు, నార్త్ రాజుపాలెం సెక్టారు కోడవలూరు మండలం, నాయుడు పాలెం పంచాయితీలోని అంగన్వాడీ కేంద్రం నందు బుధవారం పోషకాహారంలోని విలువలు గురించి గర్భవతులకు మరియు బాలింతలకు అంగన్వాడీ సూపర్‌వైజర్ టి. నాగభూషణమ్మ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమె గర్భవతులకు మరియు బాలింతలకు అనిమీయా (రక్తహీనత) గురించి, మరియు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు గల ఆహారం గురించి తెలియజేశారు. అంతేకాక వారికి చిరుదాన్యంతో తయారిచేసిన పదార్ధలు ప్యాకెట్ రూపంలో ఉచితంగా ఇవ్వటం జరిగింది. ఈ కర్యక్రమంలో సునీత, మదుసూదరమ్మ, ఇస్తీరమ్మ, అనురాధ ఆశ వర్కర్ సురేఖ, అంగన్వాడీ హెల్పర్ సుదర్శనమ్మ పాల్గొన్నారు.



# వనసంరక్షణ పేరుతో దోపిడి

### పెత్తనమంతా ఆఅధికారిదే..లక్షల్లో నిధులస్వాహాకు యత్నం

**వరికుంటపాడు, సెప్టంబర్11, ప్రభాతవార్త:** ఓవైపు మొక్కలు నాటండి, సంరక్షించండి అంటు ప్రగల్భాలు పలుకుతున్న అటవీశాఖాదికారులు దోపిడీకి ప్రయత్నాలుచేస్తు వనసంరక్షణ సమితి పేరుతో ఉన్నతాదికారులను ప్రక్కదోవ పట్టిస్తు లక్షల్లో నిధులు స్వాహా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్న సంఘటన వరికుంటపాడు మండలంలో వెలుగులోకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం అటవీ విస్తీర్ణం పెంచే యోచనలో భాగంగ సామాజి కవనాలను అభివృద్ధి చేసేందుకు నిధులను మంజూరు చేస్తుంది ఆనిధులు ఉపయోగించి ప్రభుత్వ బంజరు భూముల్లో వనసంరక్షణ సమితులఆద్వర్యంలో మొక్కలు నాటి వనాలను అభివృద్ది చేస్తుందని వాటిద్వార వచ్చే ఆదాయంకూడా వి.ఎస్.ఎస్‌లకు అందాల్సి వుండగ అటవీశాఖ అది కారులే అపనులను చేపట్టి నిధుల దోపిడీకి యత్నం చేస్తున్నారు. వరికుంటపాడు మండల పరిధిలోని కనియంపాడు, విరువూరుతోపాటు, దుత్తలూరు సరిహద్దుప్రాంతం కొత్వపేట ఏరియాలో సిఎ ల్యాండ్, ఆర్ఎఫ్ ల్యాండ్‌లలో షుమారు 116హెక్టార్లలో మొక్కలు నాటుతున్నారు. అయితేఈ మొక్కలు నాటే కార్యక్రమానికి షుమారు కోటి రూపాయలు నిధులు మంజూరయ్యాయి. ఆనిధులతో ఉదయగిరి అటవి అధికారులే మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించా రు. ఈపనులు కనియంపాడు వనసంరక్షణ సమితి కమిటి సభ్యులతో నిర్వహించాల్సి వుండగ వారిని ప్రక్కనపెట్టి ఎక్కడో సుదూర ప్రాంతాలనుంచి కూలీలను తీసుకొచ్చి అధికారులు పనులు చేయించడం ఆపనుల్లో నిభందనలు పాటించలేదన్న ఆరోపణలువినిపిస్తున్నాయి. ఓవైపు మొక్కలు నాటుతుంటే మరోవైపు ముందునాటిన మొక్కలు ఎండిపోయి వుండడం వారి పనితీరును ఎండకట్టవచ్చు. వనసంరక్షణ సమితి ఆద్వర్యంలోనే పనులు జరగాలని గత ప్రభుత్వం జిఒ నంబర్2ను విడుదల చేయగ ఆజీఒను సైసం లెక్కచేయకుండఅధికారులు తమ ఇస్టానుసారంగ వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వున్నాయి. విరువూరు ఆర్ఎఫ్ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కాంచురువు వనసంరక్షణ సమితి ఆద్వర్యంలో జరగాల్సి వుండగ అక్కడ కూడ ఆవున్నతాదికారే పనులు చేయించారు. ఈపనులు విఎస్ఎస్‌కమిటీలు తాము చేస్తామని ముందుకొస్తే నలబైశాతం కమీషన్ ఇవ్వాలని అధికారులు డిమాండ్‌చేస్తున్నారు. దీంతో తాము పనులు చేయలేక పోతున్నట్లు కమిటి సభ్యులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అటవీ సంపదను కాపాడాల్సిన అదికారులే మొక్కల పెంపకంలో అవినీతి అక్రమాలకుపాల్పడుతున్నట్లు ఆరోపణలు రావడం గ్రామీణ స్థాయిలో చర్చలకు దారితీస్తున్నాయి. కావున జిల్లా అధికారులు స్పందించి జరిగిన పనులపైవిజిలెన్స్ అదికారులతో విచారణ జరపితే అటవీ అధికారుల అవినీతి గుట్టు రట్టవుతుందని స్థానికులు కొరుచున్నారు.



# జగనన్న కాలనీలను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు

**ఉదయగిరి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని కొండయ్య పాలెం పంచాయితీలో గల గంగిరెడ్డిపల్లి గ్రామంలో జగనన్న లేఔట్ లో ఏర్పాటు చేసిన కాలనీలను విజిలెన్స్ ఏ ఈ వెంకటరెడ్డి తన సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. దాదాపుగా నాలుగు గంటల పాటు జరిగిన ఈ తనిఖీల కార్యక్రమం పూర్తిసాయిలో తనిఖీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. లబ్దిదారులు ఇంతవరకు కొన్ని కాలనీలను అసంపూర్తిగా వదిలేసారని పూర్తిగా ఒక ఇల్లు కూడా కట్టడం జరగతేవని ఆయన తెలిపారు. కాలనీల నిర్మాణం వ్యవహారంలో కాంట్రాక్టర్ అవినీతికి పాల్పడ్డాడా లేదా అనేది విచారణలో తెలుతుందని ఆయన అన్నా రు. కొంతమంది లబ్దిదారులు కనీసం ఇంటి నిర్మాణానికి పునాదులు కూడా వేయలేదని అలాంటి వారికి నోటీసులు ఇచ్చి తొందరలోనే కాలనీలో నిర్మించే విధంగా చర్యలు తీసుకునే విధంగా సంబంధించి అధికారులకు సూచనలు చేస్తామని ఆయన అన్నారు ఉదయగిరి హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# కావలి తీర ప్రాంతంలో గణేష్ నిమజ్జన కోలాహలం

**కావలి రూరల్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త** కావలి రూరల్ మండల తీర ప్రాంతాలు తుమ్మలపెంట, కొత్తసత్రం, చెన్నాయపాళెం పెదపట్టపుపాళెం సముద్ర తీరాలలో వినాయక విగ్రహాల నిమజ్జనాలు కోలాహ లంగా జరిగాయి. ఐదు రోజులు పూజలందుకున్న గణనాధులు బుధవారం నిమజ్జనాలకు తరలివెళ్లాయి. బాణాసంచా కాలుస్తూ మేళతాళాలతో, డిజె శబ్దాలతో, కోలాట నృత్యాలతో, రంగులు చల్లుకుంటూ బోలో గణేష్ మహరాజ్‌కు జై అంటూ అత్యంత భక్తిశ్రద్దలతో ప్రజలు భారీగా నిమజ్జనానికి తరలివెళ్లారు. మహిళలు పురుషులకు పోటీలు పడుతూ నిమజ్జన కార్యక్రమానికి వెళ్లడం విశేషం. కావలి తీర ప్రాంత జనసందోహమైంది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కావలి రూరల్ పోలీసులు దారి పొడవునా తనిఖీలు నిర్వహించారు. వినాయకుడి విగ్రహాలను క్రమపద్దతిలో పంపుతూ గట్టి బందోబస్తు చేపట్టారు.



# చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

**ఉలవపాడు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సీడీపీఓ అరుణ అన్నారు. ఉలవపాడు మండలం మన్నేటికోట శంకర్ నగర్ కాలనీలో కామాంధుడు చరకు బలి అయిన మైనర్ బాలిక కుటుంబాన్ని సీడీపీఓ అరుణ బుధవారం సందర్శించారు. ఆమె వారితో మాట్లాడుతూ పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి వారి దినచర్యపై జాగ్రత్తగా ఉండాలని పిల్లల సంరక్షణ కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకుల హాస్టల్‌లో చేర్పించి వారి సంరక్షణకై తగు ఏర్పాట్లు చేసుకోవాలని ప్రభుత్వం బాలికకు అందజేయు ఆర్థిక సహాయాన్ని త్వరలో అందజేస్తామని సీడీపీఓ తెలియజేశారు.



# రాపూరు పోలీస్ స్టేషన్‌కు ఎస్ఐని నియమించడం మరిచారా

**రాపూరు, సెప్టంబరు11ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని పోలీస్ స్టేషన్‌కు ఎస్ఐని నియమించడం జిల్లా పోలీసు ఉన్నతాధికారులు మరిచిపోయారా అని రాపూరు మండలంలోని ప్రజలు చర్చించుకుంటున్నారు. గతంలో ఇక్కడ వున్న ఎస్ఐ మాల్యాద్రిని ప్రకాశం జిల్లా పర్చూరు స్టేషన్‌కు బదిలీ చేశారు. ఈ బదిలీకి ముందే రాపూరు స్టేషన్‌కు ఎస్ఐగా శివ శంకర్‌నునియమిస్తూ జిల్లా ఏస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఎస్ఐ శివ శంకర్ ఇక్కడ జాయిన్ కాలేదు. ఇంతలోశివ శంకర్‌ను దక్కిలి స్టేషన్‌లో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన దక్కిలిలో జాయిన్ అయ్యారు. అయితే గత 15 రోజులలో రెండు మార్లు జిల్లాలో ఎస్ఐలు బదిలిలు జరగగా ఇందులో రాపూరు స్టేషన్‌కు మాత్రం ఎస్ఐను నియ మించలేదు. దీంతో రాపూరు పోలీస్ స్టేషన్‌కు ఎస్ఐను నియమించడం జిల్లా అధికారులు మరిచిపోయారేమో అని ప్రజలు గుస, గుసలాడుకుం టున్నారు. వివిద కేసుల నిమిత్తం స్టేషన్‌కు వచ్చే భాదితులు ఎస్ఐలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి రాపూరు స్టేషన్‌కు ఎస్ఐను నియమించాలని మండలంలోని ప్రజలు కోరుతున్నారు.



# రాపూరులో ఘనంగా వినాయకుని నిమజ్జనోత్సవం

**రాపూరు, సెప్టంబరు 11ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని శివాలయంలో తాత్కాలికంగా ఏర్పా టు చేసిన వినాయకుని నిమజ్జనో త్సవం బుదవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పలు రకాలైనపుష్పాలతో శోభాయ మానంగా ఆలంకరించిన ట్రాక్టర్‌పై వుంచి పట్టణంలోని అన్ని విధులలో ఊరేగింపు కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేరళా వాయిద్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈనిమజ్జనోత్సవంలో పెద్ద ఎత్తున యువకులు, భక్తులు పాల్గొని గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలుచేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో బాగంగా వినాయకుని లడ్డు వేలం పాట నిర్వహించగా శివాలయంవీధికి చెందిన బోప్పన శకుంతల, పోలిశెట్టి అంకుల్ బాబు రూ.73వేలకు స్వామి వారి లడ్డును సోంతం చేసుకున్నారు.



# ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పుకు బి.టి.ఎ కట్టుబడి

కండలేరు డ్యాం(రాపూరు), సెప్టంబరు11ప్రభాతవార్త ఎస్సీ వర్గీకరణపై సుప్రీమ్ కోర్టు ఇచ్చిన తీర్పుకు బహుజన టీచర్స్ అసోసియోషన్ కట్టుబడి వున్నట్లు యూనియన్ నాయకులు తెలిపినట్లు యంఆర్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిది గోవిందు రంగయ్య తెలిపారు. బిటిఎసభ్యత్వ నమోదులో బాగంగా రాపూరు మండలంలోని కండలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వచ్చిన జిల్లా యూనియన్ నాయకుల వద్ద ఎస్సీ వర్గీకరణ ప్రస్థాపన వచ్చిన సమయంలో యూనియన్ నాయకులు ఇందుకుమద్దతు ప్రకటిస్తూ అత్యున్నత న్యాయస్థానం అసమానతలు తొలగి అందరూ సమానంగా వుండాలన్న ఉద్దేశంతోఇచ్చిన తీర్పును తాము ఎట్టి పరిస్థితులలో దిక్కరించమని చెప్పినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోబిటిఎ రాష్ట ఆదనపు ప్రధాన కార్యదర్శి డి.మాల్యాద్రీ, జిల్లా ఆధ్యక్షుడు మణి సుబ్బు, జిల్లా ప్రధాన కార్యదర్శిమాస ప్రసాదు, జిల్లా ట్రేజరర్ షేక్ రియాజ్, జిల్లా ఉపాధ్యక్షులు కోమ్మల క్రిష్ణయ్య, జిల్లా కార్యదర్శి రాజశేఖర్, మండలాల భాద్యులు శంకరయ్య, షేక్ ఖాజా రహంతుల్లా, హజరత్, చిట్టిబాబు తదితరులు వున్నట్లు రంగయ్య తెలిపారు.




# రాపూరు అరుంధతీయ వాడలో వైభవంగా గణేష్ నిమజ్జనోత్సవం

రాపూరు, సెప్టంబరు11ప్రభాతవార్త మండల కేంద్రమైన రాపూరులోని అరుంధతీయ వాడలో బుదవారం గణేష నిమజ్జనోత్సవం వైభవంగా నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు, మద్యాహ్నం అన్నదాన కార్యక్రమంనిర్వహించారు. సాయంత్రం స్వామి వారిని పలు రకాలైన పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి, పలు రకాలైనవిద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు. అనంతరం స్వామి వారి లడ్డు వేలం పాట నిర్వహించగా స్వామివారి పెద్ద లడ్డును బాదూషా, శివ, ప్రసన్న, త్రిబునేష్, బాబులు రూ.31,500లకు సోంతం చేసుకున్నారు. చిన్న లడ్డును నల్లగళ్ల నరసింహా రూ .10 వేలకు సోంతం చేసుకున్నాడు. తదుపరి డిజె సౌండ్లతో, యువత ఒకరిపైఒకరు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా స్వామి వారి గ్రామోత్సవం నిర్వహించిన తరువాత గణేష నిమజ్జనం నిర్వహించారు.



# బోగోలులో ఆర్వోబి నిర్మాణానికి త్వరలో శంఖుస్థాపన



**బిట్రగుంట, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బోగోలు ఎల్‌సి గేటు 144వ వద్ద ఆర్వోబి నిర్మాణానికి త్వరలో శంఖుస్థాపన చేయడం జరుగుతుందని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి చెప్పారు. మండలంలోని విశ్వనాధరావుపేట, కడనూతల గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. విశ్వనాధరావుపేటలోని గణేష్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం విలేకర్లతో మాట్లాడారు. గత ఐదు సంవత్సరాలుగా నియోజకవర్గంలో పడకేసిన అభివృద్ధి పనులను దశల వారీగా ప్రారంభిస్తూ శాశ్విత అభివృద్ధి పనులపై దృష్టి సారించినట్లు తెలిపారు. అందులో భాగంగా ఏడాది లోగా కావలి కాలువ పరిధిలో వుండే ఆయకట్టు రైతులకు రెండు పంటలకు నీరందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. భవిష్యత్‌లో సోమశిల జలాలు నేరుగా కావలి కాలువకు వచ్చేలా బైపాస్ కెనాల్, కావలికి తాగునీరు అందించేందుకు సిబిఆర్ నుంచి బైపాస్ కెనాల్ ఏర్పాటు చేస్తామన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లామన్నారు. పలు గణేష్ మండపాల పూజల్లో పాల్గొనేందుకు విచ్చేసిన సందర్భంగా గణేష్ కమిటీ సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఆయన వెంట మండల టిడిపి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాలేపాటి నాగేశ్వరరావు, ఎల్.సుధీర్‌బాబు, మాజీ ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.

# విజయవాడ వరద బాధితులకు విశ్రాంత ఉపాధ్యాయుడు సుబ్బారెడ్డి రూ.30వేలు విరాళం



**ఉలవపాడు, సెప్టెంబర్ 11 , ప్రభాతవార్త :** విజయవాడ వరద బాధితులకు విశ్రాంత ఉపాధ్యాయుడు కే.సుబ్బారెడ్డి తన వంతు సాయం అందించారు. ఉలవపాడు మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ పీవీ రమణయ్యను కలిసి బుధవారం రూ.30వేలు చెక్కును అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఈ మధ్య కురిసిన వరదల్లో విజయవాడలోని కొన్ని ప్రాంతాల్లో ప్రజలు సర్వస్వం కోల్పోయి ఇబ్బందులకు గురవుతున్నారని, అలాంటి వారికి సుబ్బారెడ్డి సాయమందించడం అభినందించదగ్గ విషయమన్నారు.

## విద్యార్థులు మంచి నడవడికతో జీవితం గడపాలి



**కావలి రూరల్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** విద్యార్థులు వారి స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకోకుండా నైతికత,మంచి నడవడికతో జీవితం గడిపి ఉన్నత జీవితాశయం కలిగి వుండాలని విశ్రాంత ప్రధానోపాధ్యాయిని చాకలకొండ శారద తెలిపారు. జమాతె ఇస్లామి హింద్ మహిళా విభాగం కావలి శాఖ ఆధ్వర్యంలో బుధవారం కావలి పట్టణంలోని క్రాంతి ఇంగ్లీషు మీడియం పాఠశాల నందు నైతికతయే నిజమైన స్వేచ్ఛ అనే అంశంపై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శారద ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం పిల్లల్లో నైతికత చాలా అవసరమన్నారు. పిల్లల్లో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కూడా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో బుష్రా, షకీలా షాహిన, సుమయ్య, పర్విన్, నూర్జహాన్, పాఠశాలలోని 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు, స్థానిక బాధ్యులు మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి సర్టిఫికేట్లు ఉన్నత విద్యకు ఎంతగానో ఉపయోగపడతాయి



**కావలి రూరల్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** ఎన్‌సిసి సర్టిఫికేట్లు ఉన్నత విద్య చదువుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయని ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు తెలిపారు. కావలి పాతవూరులోని పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలో రెండవ సంవత్సరానికి చెందిన ఎన్‌సిసి క్యాడెట్స్ 54 మంది ఈ ఏడాది జనవరిలో ఎ సర్టిఫికేట్ కొరకు హాజరుకాగా వీరిలో 42 మంది ఎ గ్రేడ్, 12 మంది బి గ్రేడ్‌లో ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, ఎన్‌సిసి అధికారి షేక్ మస్తాన్‌వలి, హవల్దార్ దేవేంద్రకుమార్‌శర్మల చేతుల మీదుగా సర్టిఫికేట్లు అందజేశారు. అనంతరం హెచ్‌యం సుబ్బారావు మాట్లాడుతూ ఎన్‌సిసి సర్టిఫికేట్లు త్రిపుల్ ఐటి, పాలిటెక్నిక్, డిఎడ్, బిఇడి, మెడికల్, ఇంజనీరింగ్ కోర్సులలో చేరడానికి, ఆర్మీ, నావెల్, ఎయిర్‌ఫోర్స్, ఫారెస్ట్, ఫైర్ డిపార్ట్‌మెంట్, పోలీస్ శాఖలో, ప్రభుత్వ ఉద్యోగాలు పొందడానికి ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్‌అదాలత్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**కావలి రూరల్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** ఈ నెల 14వ తేదిన జరిగే జాతీయ మెగా లోక్‌అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కక్షదారులకు లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి తెలిపారు. కోర్టుకు రాని కేసులు, పెండింగ్ కేసులు, ఖర్చు కాలయాపన లేని అంతిమ తీర్పును లోక్‌అదాలత్‌లో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కావలి న్యాయస్థానాల న్యాయమూర్తుల ఆధ్వర్యంలో జరిగే లోక్‌అదాలత్‌లో కక్షదారులకు సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. లోక్‌అదాలత్‌లో నిరుపేదలకు, ఎస్సీ,ఎస్టీలకు ఉచిత న్యాయ సహాయం, న్యాయ సలహాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**మర్రిపాడు, సెప్టెంబర్11ప్రభాతవార్త:** జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జిల్లా అటవీ అధికారి ఆవుల చంద్రశేఖర్ ఆదేశాల మేరకు ఆత్మకూరు ఎఫ్ఆర్ఓ సహకారంతో బుధవారం మర్రిపాడు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మొక్కలు నాటే కార యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ఎంపిడిఓ, తహసిల్దార్, ఎఇఓ, ఎస్ఐ, ఎఓ, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్స్‌పాల్, అటవీ అధికారులు ఆత్మకూరు ఎఫ్ఆర్ఓ , మర్రిపాడు డిఆర్ఓ , కె.ఎన్.పల్లి, కృష్ణాపురం ఎఫ్‌బిఓలు పరబ్రహ్మం, మల్లిఖార్జున, ఖాసిం, చెంచురాములు, మహేష్, శ్రీను, శివకుమారి, శ్రీరామరాజు, కెఎన్‌పల్లి బేస్‌క్యాంప్ , మండల నాయకులు జనార్ధన్‌నాయుడు, కస్తూరిభా స్కూల్ ప్రిన్స్‌పాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## మంచి పౌష్టికాహారం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుదల



**సంక్రాతిపల్లి(రాపూరు),సెప్టంబరు11ప్రభాతవార్త :** గర్భవతులు,బాలింతలు మంచి పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా వారిలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని వేపినాపి సెక్టార్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సౌజన్య తెలిపారు. పోషణ మహా కార్యక్రమంలో బాగంగా రాపూరు మండలంలోని సంక్రాంతిపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మంచి పోషక విలువలు వున్న ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతంగా వుండవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు శైల, సుజాత,శకుంతలమ్మ, రేణుక,ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాద్యాయుడు ఆర్ రవికాంత్,పలువురు గర్భవతులు,బాలింతలు వున్నారు.

## ఆరోగ్యశాఖలో జిఓ 85పై నిరసన



**జలదంకి,సెప్టంబర్11,ప్రభాతవార్తః** వైద్య ఆరోగ్యశాఖలో ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ నంబర్ 85కు వ్యతిరేకంగ జలదంకి ప్రాధమిక ఆరోగ్యకేం కేంద్ర వైద్యాదికారి శ్రీనివాసుల ఆద్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈసందర్బంగ డాక్టర్‌తోపాటు సిబ్బంది ఆందోళన వ్యక్తంచేశారు.ఈజీఓను ప్రభుత్వం అర్ధాంతరంగ తీసుకురావడంతో మూడేళ్ళు సర్వీసున్న ప్రాధమిక ఆరోగ్యకేంద్రం వైద్యులకు తదుపరి ఉన్నత విద్యా భ్యాసాలకు వెళ్ళేందుకు అవకాశాలు సన్నగిల్లుతాయని వైద్యాదికారి శ్రీనివాసులు ఆవేదన వ్యక్తంచేశారు.దీనిపై గత రెండు నెలలుగ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ గారికి రాష్ట్ర సంఘం తరఫున విన్నపాలు చేసినప్పటికి ప్రయోజనం లేదని పెదవి విరాశారు.దీంతో ఈనెల పదినుంచి రోజువారి ఆందోళన కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపాడు.ఇంకను ప్రభుత్వం చర్చలకు చర్యలు తీసుకోలేదని అన్నారు.13వతేది చర్చలకు ఆహ్వానం లేకపోతే అత్యవసర సర్వీసులు తప్ప మిగత విసి,టిసి,రిపోర్టింగులు అదికారిక కమ్యునికేషన్స్ నిలిపివేస్తామని తెలిపాడు.అప్పటికికూడా చలనం లేకపోతే నిరవదిక నిరాహారదీక్షలకు దిగుతామని అన్నారు.కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రాధమిక ఆరోగ్యకేంద్ర వైద్యుల న్యాయమైన ఆందోళనను పరిగణలోకి తీసుకొని తక్షణమే జీఓను రద్దుచేయాలని డిమాండ్‌చేశారు.

## సైదాదుపల్లిలో ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాలు



**సైదాదుపల్లి(రాపూరు),సెప్టంబరు11ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరు పంచాయితీ పరిధిలోని సైదాదుపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుదవారం పౌష్టికాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సెక్టార్ సూపర్‌వైజర్ ధనమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్త మాధవీ ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులకు,బాలింతలకు,మంచి పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలు,పౌష్టికాహార లోపం వల్ల కలిగే అనర్ధాలను వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు విజయ,వెంకటరమణమ్మ,రమాదేవి, సుజాత,అంగన్‌వాడీ కేంద్ర సహాయకులు,అశాలు,పలువురు గర్భవతులు,బాలింతలు,చిన్నారుల తల్లులు, వున్నారు.

## ముగిసిన వినాయకచవితి ఉత్సవాలు

**జలదంకి,సెప్టంబర్11,ప్రభాతవార్త :** ఆదిదేవుడు విఘ్నాలు తొలిగించే విగ్నేశ్వరుడి చవితి ఉత్సవాలు బుధవార ంతో ముగిశాయి.మండలంలోని పల్లెల్లో ఐదురోజులపాటు విశేషపూజలందుకున్న గణనాదుడు చివరిరోజు లడ్డు వేలంపాటలు,ప్రత్యేకపూజలు అనంతరం నిమజ్జనానికి తరలాయి.ఈవేడుకలు ఎంతో



ప్రత్యేకతను చాటుకున్నాయి.యువత,మహిళలు,చిన్నారులతోపాటు అందరు ఉదయంనుంచే రంగులు చల్లుకుంటుకేరింతలు కొట్టారు.గణనాదుని ప్రతిమల ముందు గణేష్ మహరాజ్‌కిజై అంటు కదంతొక్కారు.బాణాసంచామోతలు,డిజెసౌండ్స్ మిన్నంటుతుంటేయువత డ్యాన్సులువేశారు.మండలంలో దాదాపు అన్ని గ్రామాల కూడళ్ళలో ఏర్పాటుచేసిన విగ్రహాలను కావలి తీరప్రాంత సముద్రంలో నిమజ్జనంచేశారు.ఇంకను కొద్ది విగ్రహాలు మాత్రమే తొమ్మిదవ రోజున నిమజ్జనానికి ఆయా విగ్రహాల కమిటివారు నిర్ణయించారు.ఈఐదురోజులుగ్రమాలలో సందడే సందడి అన్నట్లు ఆద్యాత్మికశోభ సంతరించుకుంది.ఎక్కడ ఎలాంటి అపశ్రుతులు ఇతరత్రా వంటివి చోటుచేసుకోకుండ ప్రశాంతంగ ఉత్సవాలు జరగడంలో అటుపోలీసులు ఇటు నిర్వాహకులు గట్టి చర్యలు తీసుకొని అందరి ప్రశంశలందుకున్నారు.

## సీఆర్ఎంటీలు బాధ్యతగా విధులు నిర్వహించాలి



**కోవూరు, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** మండల విద్యాశాఖలో పనిచేస్తున్న సీఆర్ఎంటీలు వారికి కేటాయించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని సర్వశిక్షా అభియాన్ ఏఎంవో సుధీర్‌బాబు అన్నారు. కోవూరులోని మండల విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం మండలంలోని అన్ని కాంప్లెక్స్‌లకు సంబంధించిన సీఆర్ఎంటీలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సీఆర్ఎంటీ ఒక ప్రత్యేక రిజిస్టర్‌ను ఏర్పాటు చేసుకుని అందులో వారి కాంప్లెక్స్ పరిధికి సంబంధించిన పూర్తి వివరాలు అందులో నమోదు చేసుకుని ఉండాలన్నారు. ఇది వారికి కూడా ఎంతో ఉపయోగకరమన్నారు. ఎన్ఎంఎంఎస్ పరీక్షకు సంబంధించి ఎక్కువ మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యేలా సీఆర్ఎంటీలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా వారికి ఇచ్చిన జాబ్ చార్ట్ ప్రకారం పూర్తిస్థాయిలో పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. ఈ సమీక్షలో మండల విద్యాశాఖ అధికారులు రహీమ్, వై. చెంచులక్ష్మమ్మ, సీఆర్ఎంటీలు ఉన్నారు.

## సర్పంచ్ చొరవ ఇతరులకు స్ఫూర్తిదాయకం



**కోవూరు, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** ఒక వైపు గ్రామ సర్పంచ్‌గా విధులు నిర్వహిస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేస్తూ మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా పాల్గొని లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీలా తెలిపారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పౌష్టికాహార మాసోత్సవాల సందర్భంగా బాలింతలకు సీమంతాల కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని 15 మంది గర్భవతులకు సాంప్రదాయబద్ధంగా పసుపు , కుంకుమ , చీర, రవిక , స్వీట్లు, పండ్లు అందజేసి ఆయన మంచితనాన్ని నిలుపుకున్నారన్నారు. ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త వారి వారి పరిధిలో ఉన్న గర్భవతులకు , బాలింతలకు పౌష్టికాహారంపై మరింత అవగాహన కల్పించేలా దృష్టి పెట్టాలన్నారు. దీంతో పాటు చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను అందించి క్రమం తప్పకుండా ప్రతి నెల చిన్నారుల యొక్క బరువు, ఎత్తు సరి చూసేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వస్తున్న పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా గర్భవతులకు, బాలింతలకు అందించడమే కాకుండా కేంద్రాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఎం కళావతి, పంచాయతీ కార్యదర్శి అశోక్‌కుమార్, ఎంఎల్‌హెచ్‌పీ స్రవంతి, అంగన్‌వాడీ కార్యకర్తలు సుజాత, అపర్ణ, భవాని, మనీషా, ఆయాలు ఉన్నారు.

## ఇసుక తరలింపుకు బోట్లు సిద్ధం

**కోవూరు, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామ పరిధిలో ఉన్న పెన్నానది నుంచి ఇసుకను తరలించేందుకు సంబంధిత భూగర్భ గనుల శాఖ భారీస్థాయిలో బోట్లను సిద్ధం చేసింది. ఈ బోట్లను భారీ వాహనాల ద్వారా సంబంధిత పెన్నానది పరివాహక ప్రాంతం దగ్గరకు తీసుకువచ్చారు. పెన్నానదిలో నుంచి ఈ బోట్ల ద్వారా ఇసుకను తీసుకుని వచ్చి అక్కడి నుంచి



టిప్పర్ల ద్వారా కోవూరు షుగర్ ఫ్యాక్టరీలో ఏర్పాటు చేసిన డంప్‌కు తరలించేందుకు సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రస్తుతం ఈ బోట్లు ఆ ప్రాంత వాసులను కనువిందు చేస్తున్నాయి.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



**బుచ్చి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :** పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఉమా సూచించారు.బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని దామరమడుగు పంచాయితీ పరిధిలోని ఆర్ఆర్ నగర్‌లో 2 సెంటర్‌లో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతు రక్తహీనత, మాతాశిశ మరణాలు, బరువు తక్కువ పిల్లలు ఆరోగ్యం కాపాడేందుకు తాజా కూరగాయాలు, ఆకుకూరలు, చిరుధాన్యాలు, తాజా పండ్లు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భం గా బాల సంజీవిని కిట్లు గర్భవతులు,బాలింతలకు అందజేశారు. బేటిబచావో,బేటి పడావో కార్యక్రమం ద్వారా ఆడపిల్లలను రక్షించుకుటకుఉపయోగపడుతుందని అన్నారు.ప్రభుత్వ వైద్యశాలలోనే కాన్పులు చేయించుకోవాలని,ఎఫ్ఆర్,ఎస్ ద్వారా టిహెచ్ఆర్ కిట్లను ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాటగిరి విజయమ్మ, అంగన్‌వాడీ టీచర్లు జి.వి రమణమ్మ,డి.లలితా, ఎన్. సుజాత, ఆశావర్కర్లు అరుణ, గర్భవతులు,బాలింతలు,ప్రీస్కూల్ పిల్లలు,తల్లులు,టిహెచ్ఆర్ పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

## రక్తహీనత నివారణకు మంచి పౌష్టికాహారం



**ఏపూరు(రాపూరు),సెప్టంబరు11ప్రభాతవార్త :** రక్తహీనతను మంచి పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా నివారించవచ్చని గోనుపల్లి సెక్టార్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి తెలిపారు. పోషణ్ మహా ఉత్సవాలలో బాగంగా మండలంలోని ఏపూరు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం 1లో పౌష్టికాహార మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, మాట్లాడుతూ రక్తహీనతను మంచి పోషకాలు వున్న ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఆధిగమించవచ్చన్నారు. గర్భవతులు,బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాలలో పంపిణీ చేసే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడంతో పాటు,పెరటి చెట్ల పెంపకం ద్వారా మంచి పోషక విలువలు వున్న ఆకు కూరలను ఆహారంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని గర్భవతులు,బాలింతలు వున్నారు.

## దగదర్తిలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం



**దగదర్తి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** దగదర్తి గ్రామంలో బుధవారం భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. దగదర్తి మండలంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు బిజెపి సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మహేంద్ర యాదవ్, బ్రహ్మానందం, రాఘవేంద్ర స్కూలు కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## సిఐని కలిసిన తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్



**ముత్తుకూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** సిఐగా రెండు రోజుల క్రితం రవీ నాయక్ బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ముత్తుకూరు మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్ మర్యాదపూర్వకంగా బుధవారం సిఐ కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా ముత్తుకూరులో పారిశ్రామిక నగరంగా పేరుందని ముత్తుకూరులో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని వాటి నివారణ చర్యలు తీసుకోవాలని సిఐని కోరారు. పలు టిడిపి నాయకులను సిఐకి పరిచయం చేశారు.

## నేరేడుపల్లిలో పోషకాహార మహోత్సవాలు



**వింజమూరు, సెప్టెంబర్11ప్రభాతవార్త:** వింజమూరు మండలంలోని నేరేడుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవాలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ పద్మజాకుమారి , సూపర్‌వైజర్ సుజాత హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు సరిపడా పోషకాహారాన్ని తీసుకోవాలని , అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే ఐరన్, పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. సెప్టెంబర్ 1నుండి 30వ తేదీ వరకు ఈ మాసోత్సవాలను నిర్వహిస్తామని, అంగన్‌వాడీ కార్యకర్తలు విధిగా కార్యక్రమాలను నిర్వహిస్తూ గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించాలన్నారు. పాలు, గుడ్లు, చిక్కీలు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందజేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో కార్యకర్త ఎ.లీలీవతి , ఏఎన్ఎం విజయమ్మ, ఎంఎల్‌హెచ్‌పి జననీ, హెల్త్ ఎడ్యుకేటర్ గిరిజాకుమారి, ఆశావాలంటీర్ అరుణ, తల్లులు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## వికసిత భారత్‌పై అవగాహన



**నెల్లూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త– వైద్యం :** నగరంలోని సంతపేటలో ఉన్న బీఎంహెచ్ఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వికసిత్ భారత్ 2047 పై పీహెచ్‌సీ వైద్యాధికారులకు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మల్లి పెంచలయ్య నిర్వహించాడు. ఈ సందర్భంగా పెంచలయ్య మాట్లాడుతూ వికసిత భారత్ 2047 వైద్య ఆరోగ్య శాఖ ప్రణాళిక రూపొందించు విధానంపై పవర్ ప్రజెంటేషన్ ద్వారా వైద్యాధికారులకు తెలియజేశారు. వైద్యాధికారులు తమ సిబ్బంది చేత క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి మాతా శిశు మరణాలు, కనువ్యాధి, ఆత్మ హత్యలు మధుమేహం వ్యాధులు వాటి నివారించే సూచనలు సమర్పించాల్సిందిగా వైద్యాధికారులను పెంచలయ్య ఆదేశించాడు. క్షేత్రస్థాయిలో వచ్చిన సూచలని పరిగణలోకి తీసుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వికసిత్ భారత్ 2047 ప్రణాళిక రూపొందిస్తామని పెంచలయ్య తెలిపారు. ఈ అవగాహన సదస్సులో పలువురు వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న లేఔట్లో విజిలెన్స్ విచారణ



**వరికుంటపాడు, సెప్టంబర్11,ప్రభాతవార్తః**నూతన ప్రభుత్వం ఏర్పడిన అనంతరం గత ప్రభుత్వ హయాంలో జరిగిన జగనన్న లేఔట్లలో జరిగిననిర్మాణాలపై విజిలెన్స్ విచరణకు ఆదేశించగ బుధవారం వరికుంటపాడు మండల కేంద్రంలోని జగనన్న లేఔట్లలో విజిలెన్స్ ఎఇ వెంకటరెడ్డిఆద్వర్యంలో విచారణ చేశారు.ఈలేఔట్లో మొత్తం 60మంది లబ్దిదారులకు ప్లాట్లు కేటాయించగ అందులో 33మందికి సంబందించి కాంట్రాక్టర్ ద్వారా ఇళ్ళనిర్మాణాలు చేపట్టగ ఆకాంట్రాక్టర్ బేష్‌మెంట్ లెవల్ పనులుకూడా పూర్తిచేయకుండ బిల్లులు తీసుకొన్నట్లు నిర్దారణ అయ్యింది.విజిలెన్స్ ఎఇ తెలిపిన వివరాల మేరకు ఆన్‌లైన్‌లో నమోదైన వివరాలకు లేఔట్లో నిర్మాణంలో వున్న పనులు సరిగవున్నాయాలేదా అని విచారించడం జరిగిందని అలాగే సిమెంట్,స్టీల్ లబ్దిదారులకు ఎంతమాత్రం అందాయో విచారణ చేశామన్నారు.లేఔట్లో జరిగిన పనులపై అసంతృప్తి వ్యక్తం చేసి ఉన్నతాదికారులకు నివేదికలు అందజేస్తామన్నారు.సంబందిత కాంట్రాక్టర్‌పై చర్యలుతీసు కునేందుకు నోటీసులు అందజేస్తామని తెలిపారు.ఆయన వెంట హౌసింగ్ డిఇ ప్రసాద్, సీతారామపురం ఎఇ రామకృష్ణ, వర్క్ ఇన్‌స్పెక్టర్ నాయబ్ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు సుదీర్‌బాబు బాలు తదితరులు వున్నారు.

## ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డితో వరదప్రాంతాలలో పర్యటించిన కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి



**బుచ్చి సెప్టెంబర్ 10ప్రభాతవార్త** కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డితో కలిసి బుచ్చిరెడ్డిపాళెం కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి విజయవాడలోని సింగి నగర్, పాయకాపురం ప్రాంతలలో పర్యటించారు. అక్కడ ప్రజలకు నిత్యావసర సరుకులు అవి అందుతున్నాయా లేదా అని ఎమ్మెల్యే స్వయంగా బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే అక్కడ ప్రజల కష్టాలు తెలుసుకున్నారు. బాధితులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి విజయవాడ నుండి మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెం నుండి వచ్చి శానిటేషన్ సిబ్బంది,మున్సిపల్ సిబ్బందితో కలిసి విజయవాడలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అన్ని విధాలా బాధితులకు సహాయసహకారాలు అందిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేప్రశాంతిరెడ్డి కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డిని అభినందించారు.

## పౌష్టికాహారం గర్భవతులకు,బాలింతలకు ఆరోగ్యం



**బుచ్చి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త** గర్భవతు లకు,బాలింతలకు పౌష్టికాహారం చాలా కీలక మైనదని కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ సూచిం చారు .బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయి తీలోని గాంధీనగర్ మెయిన్, గాంధీనగర్ జి.సి, పాత బస్టాండ్ అంగన్‌వాడీ సెంటర్‌లో సూపర్‌వైజర్ శకుంతల నేతృత్వంలో జరిగిన పౌష్టికాహార మాసోత్స వాలలో పాల్గొన్న సందర్భంగా వారు తల్లులకు గర్భవతులకు పలుసూచనలు ఇచ్చారు. అనంతరం వైద్య ఆరోగ్య సూపర్‌వైజర్ పద్మ .పౌష్టికాహారం వల్ల కలిగే లాభాలను వివరించారు. గర్భవతులకు రక్తహీనత రాకుండా అంగన్‌వాడీ కేంద్రాలలో బాలామృతం, గుడ్లు పౌష్టికాహారం అందిస్తున్నారని దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలకు తప్పకుండా వ్యాక్సినేషన్ వేయించాలని సూచించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను టిడిపి నాయకులు కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, తెలుగుదేశం నాయకులు దశరధ్ పరిశీలించి అంగన్‌వాడీ కార్యకర్తలను అభినందించారు.ఈకార్యక్రమంలో గాంధీనగర్ మెయిన్ కార్యకర్త ఎం.సునీత, గాందీనగర్ జి.సి ఎస్‌డి ఫైరోజ్ సుల్తాన్, పాత బస్టాండ్ సెంటర్ సిహెచ్ సుజాత, ఎఎన్ఎం విజయమ్మ, శోభా, సూపర్‌వైజర్ పద్మ, ఎంఎస్‌ఎకె చైతన్య, పాల్గొన్నారు.ఉర్దూబాలుర స్కూల్‌లో రక్తిహీనతపైన అవగాహన కల్పించారు.

## శాంతి భద్రతల పర్యరక్షణకు పోలీసులకు ప్రజలు సహకరించండి



**ముత్తుకూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త** శాంతి భద్రతల పర్యరక్షణకు పోలీసులకు ప్రజలు సహకరించండని కృష్ణపట్నం సర్కిల్ సిఐ రవి నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా జరిగాయని అలాగే నిమజ్జన కార్యక్రమాలు కూడా జరుగుతుండాయని ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు డిఎస్పి సమక్షంలో సర్కిల్‌కు సంబంధించి మూడు చోట్ల విగ్రహ నిమజ్జన కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తుకు పటిష్టంగా ఏర్పాటు చేసామన్నారు. ముత్తుకూరు మండలం పారిశ్రామిక కారిడార్ కావడం వల్ల ఇతర ప్రాంతాల నుంచి ఉద్యోగ స్తులు, పరిశ్రమలో పనిచేసే కార్మికులు ఎక్కువగా ఉంటారని ఎక్కడైనా గుర్తు తెలియని వ్యక్తులు తరాస పడితే పోలీసు సిబ్బందికి తెలియజేయాలని ఆయన ప్రజలను కోరారు. గ్రామంలో ఏదైనా సమస్యలు వుంటే నా దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు.

## కోలాహలంగా లడ్డు వేలం



**కోవూరు, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని టీఎన్‌సీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన భారీ విగ్రహం దగ్గర, అదేవిధంగా కొత్తూరు రోడ్డులోని గ్రామ పంచాయతీ వద్ద , శాంతినగర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద లడ్డు వేలం పాటలు జోరుగా సాగాయి. కొంతమంది పోటీలు పడి ఈ లడ్డులు కైవసం చేసుకునేందుకు సమాయత్తం అయ్యారు. మొత్తం మీద వేలంపాటలో ఎక్కువ మొత్తం చేపట్టిన వేలందారునికి సంబంధిత వినాయక విగ్రహ నిర్వాహకులు లడ్డును అందజేశారు. లడ్డు కైవసం చేసుకున్న వారు ఆ ప్రాంతం నుంచి కోలాహలంగా బయలుదేరారు. అదేవిధంగా మండలంలోని పలు ప్రాంతాల్లో బుధవారం వినాయక చవితి సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన విగ్రహాలు సాంప్రదాయబద్ధంగా విద్యుద్దీపాల అలంకరణలో డీజే సిస్టమ్ మధ్య నిమజ్జనానికి బయలుదేరాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత పోలీస్ శాఖ ప్రత్యేక గస్తీ ఏర్పాటు చేశారు.

## అంగరంగ వైభవంగా గ్రామోత్సవం

### - ఆకట్టుకున్న గంగా హారతి



**కోవూరు, సెప్టెంబరు 11 ప్రభాతవార్త** :కోవూరులోని టీఎన్‌సీ కళాశాల సెంటర్‌లో యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ వినాయక విగ్రహానికి బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు గతంలో ఎన్నడూ లేని విధంగా తొలిసారిగా గంగాహారతి కార్యక్రమాన్ని కూడా సాంప్రదాయబద్ధంగా చేపట్టి ప్రజలను ఆకట్టుకున్నారు. స్వామివారి నిమజ్జనం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈవెంట్ కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. భారీ సెట్టింగులు, విద్యుద్దీపాల వెలుగుల్లో ఈ వినాయకుడు నిమజ్జనానికి బయలుదేరారు. ఈ ఉత్సవంలో యువత, చిన్నారులు పెట్టే కేరింతలు అందరినీ అలరింపజేశాయి. తొలిసారిగా మండలంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాలను వీక్షించేందుకు పలు ప్రాంతాల నుంచి ప్రజలు స్వచ్ఛందంగా హాజరయ్యారు. ఈ గ్రామోత్సవ ఉత్సవాల సందర్భంగా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు కోవూరు ఎస్సై రంగనరాథ్ గౌడ్ ప్రత్యేక ఏర్పాటు చేశారు.



## విద్యుత్ ప్రమాదాలపై గోడపత్రిక ఆవిష్కరణ



నెల్లూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త–వైద్యం నగరంలోని విద్యుత్ భవన్లో స్కాడ కార్యాలయంలో నెల్లూరు జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ విజయన్ విద్యుత్ ప్రమాదాలపై రైతులకు అవగాహన కల్పించే దిశగా గోడ పత్రికను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఈ విజయన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కే.సంతోష్‌రావు ఆదేశానుసారం ఉమ్మడి జిల్లాలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా వినియోగదారులు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. అన్ని డివిజన్‌లలో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం చేపట్టాలని చైర్మన్ తెలిపారని తెలియజేశారు. అన్ని డివిజన్లోని గవర్నమెంట్ ఆఫీసులు అన్నిట్లోనూ, విద్యుత్ సంస్థ ఆఫీసులు అన్నింటిలోనూ రద్దీ ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో ఈ గోడ పత్రికలను అంటించమని తెలిపారు. వినియోగదారుల ఇళ్లల్లు, డాబాలపై ఆడుకునే పిల్లలు తీగల పట్ల జాగ్రత్తగా ఉండాలని రహదారులు, ఇంటి పరిసర ప్రాంతాల్లో విద్యుత్ తీగలు పడి ఉంటే ఎట్టి పరిస్థితుల్లో తాకకుండా చుట్టు పక్కల వారిని అప్రమత్తం చేసి ఆ సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నాడు. హీటర్ వాడేటప్పుడు స్విచ్ ఆఫ్ చేయకుండా నీటిని తాకరాదన్నారు. వర్షాకాలంలో విద్యుత్ స్తంబాలు, తీగల్ని తాకరాదన్నారు. విద్యుత్ ఘాతానికి గురైన వ్యక్తిని నేరుగా తాకరాదన్నారు. విద్యుత్ తీగలకు దగ్గర్లో, ఇనుప వైర్లపై బట్టలు ఆరవేయకూడదన్నారు. పొడవైన, ఇనుప పైపులు, చువ్వలు, విద్యుత్ తీగలకు దగ్గరగా తీసుకెళ్లకూడదన్నారు. తీసుకెళ్తే అప్రమత్తంగా ఉండాలని, ఇంటికి వాడే విద్యుత్ సామాగ్రి(స్విచ్లు, తీగలు) ఐఎస్ఐ మార్కు ఉన్న విద్యుత్ ఉపకరణాన్ని మాత్రమే వినియోగించాలని, వాహనాల ఎగుమతి, దిగుమతి సమయాల్లో విద్యుత్ తీగల పట్ల జాగ్రత్తలు వహించాలని చెప్పాడు. ఇంట్లో విద్యుత్ కనెక్షన్‌ను ఉపయోగించే విద్యుత్ తీగలకు అతుకులు ఉంటే సరఫరాతో ప్రమాదానికి ఆస్కారం ఉంటుంది. వాటిపై దృష్టి సారించాలని విజయన్ అన్నారు. వ్యవసాయపరంగా రైతులు మోటార్ స్విచ్‌ను తడిచేతులతో, చెప్పులు లేకుండా వేయడం, ఆపడం చేయరాదని తెలిపారు. పొలాల్లో తెగిపడిన తీగలను తాకరాదని, పొలాల్లో వేసే కంచెకు విద్యుత్ కనెక్షన్ పెట్టరాదన్నారు. చేప, రొయ్యల చెరువుల చుట్టూ విద్యుత్ తీగలను నేలపై తీసుకెళ్లరాదన్నారు. జంతువుల వేటకు వాడే ఉచ్చులకు విద్యుత్ సరఫరా ఇవ్వకూడదని అన్నారు. రైతులు, పొలాల్లో ట్రాన్స్‌ఫార్మర్స్ ఫీజులు సొంతంగా వేసుకోరాదన్నారు. విద్యుత్ తీగలకు దగ్గరగా ఉన్న చెట్ల కొమ్మలను కొట్టరాదన్నారు. తెగి పడి ఉన్న విద్యుత్ తీగలు, స్తంభాలను తాకకుండా 1912 కు కానీ లేదా సంబంధిత అధికారికి గాని సమాచారం అందిస్తే సిబ్బందిని అప్రమత్తం చేస్తామని తెలిపారు. ముఖ్యంగా పొలాల్లో పని చేసే రైతులు పంపు సెట్లు వేసేటప్పుడు జరిగే ప్రమాదాలపై అవగాహన సదస్సులు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ టెక్నికల్ శేషాద్రి బాలచంద్ర, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పి.మురళి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రూరల్ ఏ.సోమశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ ఎం.శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కనస్ట్రక్షన్ టి.శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ విజిలెనన్స విభాగం బి.జగదీష్, సుధాకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రాన్స్‌ఫార్మర్స్ మధు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ ఎంఅండ్‌పీ రాఘవేంద్ర, పరంధామయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సివిల్ విభాగం శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కోవూరు రమేష్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గూడూరు నరేంద్రరెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ అశోక్, భాను నాయక్, నరసింహారావు, మధు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎనెల్ వైద్యశాల ప్రముఖ మెదడు వ్యాధి వైద్య నిపుణురాలు డాక్టర్ కె.లావణ్య కావలి రాక

**కావలి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త** నెల్లూరులోని ప్రముఖ ఎనెల్ హాస్పిటల్ ప్రముఖ మెదడు వ్యాధి వైద్య నిపుణురాలు డాక్టర్ కె.లావణ్య ఈ నెల 14వ తేది కావలి పట్టణంలోని క్రిస్టియన్‌పేట మొదటి లైన్‌లోని డాక్టర్ శివప్రసాద్ స్పెషాలిటీ వైద్యశాలకు వస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు డాక్టర్ కె.లావణ్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. తలనొప్పి, మైగ్రేన్, మెడనొప్పి, వెన్ను నొప్పి, నరాల బలహీనత, తిమ్మెర్లు, వణుకు, ఫిట్స్, మూర్ఛ, కోమ, మెదడులో కణితలు,పక్షవాతం, కండరాల జబ్బులు, మూతి వంకర, మెదడు జ్వరములు, తల తిరగడం, వెన్ను పూస సమస్యలు, మెదడులో రక్తం గడ్డకట్టుట, తలకు గాయాలు తదితర వాటిపై వైద్య సేవలందిస్తారని తెలిపారు. పాత రిపోర్టులు వుంటే వాటిని తీసుకుని మాస్క్ ధరించి రావాలని కోరారు.

## బిజెపి కార్యకర్తల జోలికి వస్తే తాట తీస్తాం



దగదర్తి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త బిజెపి కార్యకర్తల జోలికి వస్తే తాట తీస్తామని దగదర్తి మండల టిడిపి నాయకులను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండపల్లి భరత్‌కుమార్ తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. దగదర్తిలో బుధవారం ఆయన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, వైసిపిలోని కొంతమంది నాయకులు కలిసి బిజెపిలో ఉత్సాహంగా వున్న శ్రీ రాఘవేంద్ర స్కూల్ కరస్పాండెంట్ మారెళ్ళ వెంకటేశ్వర్ల ఆస్తులు మీద దాడులు నిర్వహిస్తున్నారని భరత్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి భరత్‌కుమార్ స్పందించి మాట్లాడారు. ఆనాడు వైసిపి నాయకులు, నేడు టిడిపిలోని మండల కేంద్ర నాయకులు బిజెపి కార్యకర్తల జోలికి వచ్చి దాడులు చేస్తున్నారన్నారు. బిజెపి కార్యకర్తల జోలికి వస్తే తాట తీస్తామని హెచ్చరించారు. టిడిపి విజయం సాధించడంతో మూడు నెలల క్రిందట శ్రీ రాఘవేంద్ర స్కూల్ యాజమాన్యం ఇంటిపై దాడి చేశారన్నారు. దగదర్తి గ్రామంలో సదరు నాయకుల నివాస స్థలాలకు లేని షరతులు మా బిజెపి కార్యకర్తలకు, నాయకులకు ఎలా వర్తిస్తాయని ప్రశ్నించారు. బిజెపి కార్యకర్తల ఆస్తులపై చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడుతూ రౌడీయిజం చేస్తున్నారన్నారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి చొరవ తీసుకుని బిజెపి కార్యకర్తలకు న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. ఖబడ్దార్ టిడిపి మండల నాయకులారా అంటూ తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. దగదర్తి మండల నాయకులు మునిస్వామి, సురేష్, రవి, చేబ్రోలు సురేష్, శ్రీను, భాస్కర్, శేషయ్య, నాగార్జున, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చుండి దాదినీడి చెరువు సప్లయ్‌చానల్‌కి అడ్డుకట్ట

### బీడుభూమిగా మారనున్న 500ఎకరాల మాగాణి



**వలేటివారిపాలెం సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** చుండి దాదినీడి చెరువు సప్లయ్‌చానల్‌కు అక్రమంగా అడ్డుకట్ట వేశారు.సాగునీరు అందించే ఈ సప్లయ్‌చానల్‌కు అడ్డుకట్ట పడడంతో చెరువులోకి నీరు వచ్చే అవకాశంలేదని 5గ్రామాల రైతులు వాపోతున్నారు.తద్వారా 500ఎకరాల ఆయకట్టు మాగాణి బీడుభూమిగా మారే పరిస్థితి ఏర్పడిందని వివరిస్తున్నారు.ఉన్నతాధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేస్తున్నారు. వివరాల్లోవెళితే. చుండిగ్రామ దాదినీడిచెరువు పరిధిలో వలేటివారిపాలెం, చుండి ,కాకర్లపాలెం,అమ్మపాలెం,యర్రారెడ్డిపాలెం అను 5 గ్రామాల రైతులు ఉన్నారు.500ఎకరాలకి పైగా మాగాణి ఉంది.ఈ చెరువులోకి నీరు చేరేందుకు పడమరగా సప్లయ్‌చానల్ ఉంది. పోలినేనిచెరువు కొండలలో పడిన వర్షపునీరంతా ఈ సప్లయ్ చానల్ ద్వారా చెరువులోకి వచ్చి చేరుతుంది.తద్వారా చెరువు నిండడం, వరి పండించడం ఆనవాయితీ.అయితే గత కొంత కాలంగా నెలకొన్న వర్షాభావం వలన చెరువు నిండలేదు.వరిపండలేదు.మాగాణి అంతా చిల్లచెట్లతో నిండిపోయింది.జాతీయరహదారి పనులతో ఆటంకం:

ఇటీవల మాలకొండ నుంచి శింగరాయకొండ వరకు గల సుమారు 45కి.మీ దూరంలోని ఆర్అండ్‌బి రహదారిని 167బి జాతీయరహదారిగా రూపకల్పన చేశారు.ఏడాది కాలంగా నిర్మాణపనులు చేస్తున్నారు.ఈ రహదారికి అవసరమైన కంకర,చిప్స్ తదితరాలను దాదినీడిచెరువుకి సమీపాన 'గుడిబోడు' అనే కొండనుంచి తరలిస్తున్నారు. కొండమీదనే కర్మాగారం ఏర్పాటుచేశారు.పెద్దపెద్ద డ్రిల్లింగు మిషన్లు పెట్టి పెద్దపెద్దరాళ్లను కంకరగానూ,చిప్స్‌గానూ మార్చి హైవే నిర్మాణ పనులకు బారీ వాహనాల్లో తరలిస్తున్నారు.దీంతో కొండంతా కరిగిపోతుంది. ఇపుడేమయిందంటే...గుడిబోడుకొండలో తయారుచేస్తున్న కంకర చిప్స్ తదితర మెటీరియల్‌ను హైవే నిర్మాణపనులకు సప్లయ్‌చానల్ మీదుగా తరలిస్తున్నారు.సప్లయ్‌చానల్ వాగులాగా ఉండడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీంతో చెరువు పైబాగంలోని సప్లయ్‌చానల్‌కి కంకర,రాళ్లు,మట్టితో అడ్డుట్ట వేశారు.దీనితో వాహనాల రాకపోకలకు మార్గమము సగుమమైంది.వాహనాల రాకపోకలు స్వేచ్ఛగా సాగుతున్నాయి.సాగునీటి సరఫరాకు మాత్రం ఆటంకం ఏర్పడింది. రైతుల ఆందోళన: సప్లయ్‌చానల్ అడ్డుకట్ట వేయడంతో చెరువలోకి వచ్చే వర్షపునీటి ప్రవాహం నిలిచిపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయమై మాలకొండ శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ మాజీ చైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రి,దాదినీడిచెరువు ఆయకట్టుదారులు సంఘం మాజీచైర్మన్ మాలకొండయ్యలు మాట్లాడుతూ కాంట్రాక్టర్ స్వార్ధంతో 5గ్రామాల రైతులుకు చెందిన 500ఎకరాలమాగాణి బీడుభూమిగా మారిపోనుందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.వర్షం వస్తే చుక్కనీటిబొట్టుకూడా చెరువులోకి పోయే అవకాశం లేదని తెలిపారు. అదేవిధంగా సప్లయ్‌చానల్‌ను తవ్విపాడుచేశారన్నారు.ఎక్కడ నీరు అక్కడే నిలబడే పరిస్థితి తయారైందని చెప్పారు.ఉన్నతాధికారులు తగినచర్యలు తీసుకోకపోతే తీవ్రపరిణామాలు ఉంటాయని చెరువుపల్లిమాల్యాద్రి హెచ్చరించారు. చెరువుకి వాయువ్యదిశలో గుడి బోడు అను కొండ ఉంది. 167బి జాతీయరహదారి నిర్మాణ పనులకు కంకర,చిప్స్‌ను వాహనాల్లో తరలించు నిమిత్తం యడంతో ఆయకట్టుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అను 5గ్రామాల రైతులు ఉన్నారు. సుమారు 500ఎకరాల మాగాణి ఉంది. ఈ మాగాణి అంతా బీడుభూములుగా మారే ప్రమాదం ఉందని ఆయకట్టుదారులు సంఘం

## ఈ నెల 14న మెగా జాబ్ మేళా



**కోవూరు, సెప్టెంబరు 11 ప్రభాతవార్త** : కోవూరు నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతకు కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి వారికి తగు ఉపాధి కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఈ నెల 4వ తేది గొలగమూడి రోడ్డు కనుపర్తిపాడులో ఉన్న వీపీఆర్ కన్వెన్షన్ హాల్ 25 కంపెనీలతో మెగా జాబ్‌మేళాను ఏర్పాటు చేసేలా ఇప్పటికే తగు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ జాబ్‌మేళాలో కనీసం వెయ్యి మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రత్యేక దృష్టి సారించారు. ఈ జాబ్‌మేళాలో 10వ తరగతి నుంచి పీజీ వరకు ఉత్తీర్ణులైన విద్యార్థులు పాల్గొని ఉద్యోగవకాశాలు పొందేలా చర్యలు చేపట్టారు. ఇప్పటికే జిల్లాలో కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రజల్లో ఒక ప్రత్యేకమైన ముద్ర వేసుకున్నారు. మాట ఇచ్చారంటే చేస్తారు అనే నానుడి ప్రజల్లో బాగా నాటుకుపోయింది. ఇప్పటికే కోవూరు నియోజకవర్గాన్ని క్లీన్ కోవూరుగా చేపట్టాలని ప్రత్యేక ప్రణాళికలు కూడా సిద్ధం చేశారు. ముఖ్యంగా రైతులకు అవసరమైన సాగునీటి కాలువలను పూడిక తీసేలా వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా 25 లక్షలతో ప్రొక్లెయినర్ కొనుగోలు చేసి వాటి ద్వారా కాలువల క్లీనింగ్ కార్యక్రమాలను చేపట్టేలా కొనుగోలు చేశారు. అదేవిధంగా కోవూరు నియోజకవర్గ పరిధిలోని 35 సంవత్సరాలు దాటిన మహిళనలకు క్యాన్సర్ పరీక్షలను ఒక ప్రత్యేకమైన వాహనం ద్వారా వారికి పరీక్షలు నిర్వహించేలా ఇప్పటికే చర్యలు చేపట్టారు. మంగళవారం ఇందుకూరుపేట గ్రామంలో ఈ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించే వాహనం మహిళలకు పరీక్షలు నిర్వహిస్తుంది. కోవూరు నియోజకవర్గాన్ని క్యాన్సర్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేలా కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టడం గమనార్హం. ప్రస్తుతం నిరుద్యోగ యువతకు కూడా తమవంతుగా ఉపాధి కల్పించేలా వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో మెగా జాబ్ మేళాకు చర్యలు తీసుకుంది. ఈ జాబ్‌మేళాను కోవూరు నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ జాబ్‌మేళాకు సంబంధించి సమాచారాం కొరకు 8121212873 అనే నెంబర్‌కు కాల్ చేసి సమాచారం పొందాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## కోనలో 15 నుండి పెనుశిల లక్ష్మీనృసింహునికి పవిత్రోత్సవాలు





**రాపూరు,సెప్టంబరు11ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచల కోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారికి సెప్టంబరు 15వ తేదిఆదివారం నుండి సెప్టంబరు 18వ తేది బుదవారం వరకు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ డిప్యూటీకమీషనర్ కె. విజయ సాగర్ బాబు తెలిపారు. స్వామి వారికి ఆలయంలో నిత్యం జరిగే పూజా,సేవా కార్యక్రమాలలోతెలిసీ,తెలియక జరిగే దోషాల ప్రాయశ్చిత్తం కోరకు శ్రీ పాంచరాత్రగామానుసారం ఈ పవిత్రోత్సవాలను నిర్వహించడంజరుగుతుందని ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి,పెంచలయ్య స్వాములు తెలిపారు. పవిత్రోత్సవాలలో బాగంగా తోలి రోజు 15వ తేది సాయంత్రం అంకురార్పణ,శ్రీవార్లకు పవిత్రముల సమర్పణ,16వ తేది ఉదయంఆగ్నిప్రతిష్ట,విశేష హోమం,ప్రాయశ్చిత్త హోమం, స్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం,పవిత్రముల సమర్పణ, సాయంత్రం తిరుచ్చి ఉత్సవం,విశేష హోమం నిర్వహిస్తామన్నారు. 3వ రోజు 17వ తేదిఉదయం అగ్నిప్రతిష్ట,విశేష హోమం,ప్రాయశ్చిత్త హోమం, స్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం, పవిత్రముల సమర్పణ, సాయంత్రం తిరుచ్చి ఉత్సవం,విశేష హోమం,18వ తేది విశేష హోమం,ప్రాయశ్చిత్త హోమం, స్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం,మహా పూర్ణాహుతి, స్వామివారికి శేషవాహనోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. పై కార్యక్రమాలలో స్వామి వారి భక్తులెల్లరు పాల్గొని స్వామి వారికి నిర్వహించే పవిత్రోత్సవాలను తిలకించి స్వామి వారి తీర్ధ ప్రసాదాలను స్వీకరించాలని కోరారు.

## నేడు డయల్ యువర్ ఆర్టీసీ డియం



**కావలి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త** గురువారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డియం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కావలి ఆర్టీసీ డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు బుధవారం తెలిపారు. ప్రజలు, ప్రయాణికులు తమ సమస్యలు, సూచనలను 9959225643 నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలని ఆయన కోరారు. వీలైన సమస్యలన్ని వెంటనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. గత డయల్ యువర్ డియం కార్యక్రమంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలన్నింటిని పరిష్కరించామని తెలిపారు. కావలి ఆర్టీసీ డిపో పరిధిలోని కావలి, జలదంకి, కలిగిరి, బోగోలు, కొండాపురం, దగదర్తి ప్రాంతాల ప్రజలు, ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ శ్రీనివాసులు కోరారు.

## ఉపాధి పనిదినాలు పెంచండి - ఉపాధిహామీకూలీలు



**వలేటివారిపాలెం సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** మండలంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీపథకం కూలీలకు బాసటగా నిలిచింది.ఆయా గ్రామాలకు అవసరమైన పనులు గురి ్తంచి ఆయా గ్రామాల్లో అవసరమైన కూలీలకు పనికల్పించడం ఈ పథకం ఆశయం. అయితే గ్రామానికి అవసరమైన పనులు ఎంపికచేస్తే ఇటు గ్రామానికి, అటు కూలీలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.అయితే పనులు ఎంపికలోనే పలు గ్రామాల్లో అవకతవకలు చోటుచేసుకుంటునా ్నయి. గ్రామానికి ఉపయోగపడే పనులు ఎంపికచేయడంలో గ్రామసభలు విఫలమవుతున్నాయి.యంత్రాలుతో అయ్యే పనులను కూలీలుతో చేయిస్తున్నారు.చెరువులు కుంటలు పూడికతీతపనులకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.ఈ పనులవలన పెద్దగా గ్రామానికి ఒనగూరే ప్రయోజనం ఉండదు.కానీ కూలీలకు ప్రయోజనం చేకూరుతుంది. దీంతీ వారంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.మండలంలో 26 గ్రామ పంచాయతీల్లో సుమారు 11వేల మందిదాకా ఈ పథకాన్ని వినియోగించుకుంటున్నారు.అయితే కుటుంబానికి ఒక జాబ్ కార్డు కేటాయించారు.జాబ్‌కార్డుకి ఏడాదిలో 100రోజులు మాత్రమే పనిదినాలు కల్పించారు.జాబ్‌కార్డులోని ఇద్దరు ముగ్గురు సభ్యులు ఉంటారు. ఒక్కొక్కకూలీకి పనిదినాలు సంఖ్య తగ్గిపోతాయి.దీంతో మిగిలిన రోజులు పనిలేక ఇబ్బంది పడుతున్నారు. దీంతో ప్రతికూలీకి 100రోజులు పనికల్పించాలని కూలీలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.బుధవారం మండలంలోని శింగమనేనిపల్లె,కొండారెడ్డిపాలెం,పోకూరు,శాఖవరం తదితర గ్రామాల్లో చెరువులు,కుంటల పూడికతీత పనులు ముమ్మరంగా జరిగాయి.శాఖవరంలో దాదాపు 300మంది కూలీలు పనుల్లో నిమగ్నమైనారని సీనియర్ మేట్ వెంకటనారాయణ తెలిపారు. అదేవిధంగా కొండారెడ్డిపాలెం మేట్ రాజు మాట్లాడుతూ కుటుంబసభ్యులంతా ఒకే జాబ్‌కార్డులో ఉండడంతో చాలామందికి పనిదినాలు పూర్తయినాయన్నారు.దీంతోకూలీల హాజరు తగ్గిపోయిందన్నారు. పోకూరు మేట్ సునీత మాట్లాడుతూ రికార్డుల్లో కూలీల పేర్లను ఇంటిపేర్లతో నమోదుచేయడం లేదని తద్వారా ఒకే ఇంటిపేరు గల కూలీలు ఎక్కువ మంది ఉండడంతో పనివద్ద హాజరువేసేటపుడు ఇబ్బందిగా ఉందని తెలిపారు. అధికారి వివరణ:పలు విషయాలపై ఏపీవో మహేష్ మాట్లాడుతూ పనిదినాలు సంఖ్య పెంచడం అనేది ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు.రేషన్‌కార్డుకి ఒక జాబ్‌కార్డు కేటాయించినట్లు తెలిపారు.కూలీలకు హాజరుపట్టీలో ఇంటిపేరు నమోదు చేయకపోవడం గురి ంచి మాట్లాడుతూ టెక్నికల్ ప్రాబ్లమ్ వలన అలా ఉంటుందని, మేట్‌లకు అవగాహన కల్పించి సమస్య పునరావృతం కాకుండా చూస్తానని అన్నారు.

## రక్తహీనత నివారణకు పౌష్టికాహారం తీసుకోవాలి



**గుడ్లూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలోని గుడ్లూరు మండలంలోని గుడ్లూరు–1 సెక్టార్‌లోని చెంచురెడ్డిపాలెం–2 అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు బు ధ వారం ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణ పాల్గొని మాట్లాడారు. బాలింతలు, తల్లులు, గర్భిణీలకు పలు సూచనలు చేశారు. ఆకుకూర లు, పండులన, పాలు, పప్పుదినుసులు ఎక్కువగా తీసుకోవాలన్నారు. సజ్జలు, రాగులు, జొన్నలు, చిరు ధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం వలన రక్తహీనత నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ఝాన్సీ, చిన్నామ్మాయి, కే.లక్ష్మీ, ఆయాలు ఆశా, సీహెచ్ ఎమిలియమ్మ తదితరులు పాల్గొన్నారు.